స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపుటి: 14 సంచిక: 183 :: హైదరాబాద్, గురువారము 13 - 7 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101464

నెహ్రూ తర్వాత ప్రధాని ఎవరు?

న్యూఢిల్లీ, జులై 12: "భారతదేశం ప్రజాస్వామిక దేశము. సమయమొచ్చినపుడు నెహ్రూతర్వాత ప్రధాని ఎవరుకావాలో ప్రజలే నిర్ణయిస్తారు" అని తాను తన విదేశీ పర్యటనలో విలేఖరులడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చినట్లు నేడిచట విలేఖరులతో కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు. నెహ్రూ తర్వాత ప్రధాని ఎవరని వేసిన ప్రశ్నలకు విదేశాలలో తామేమి సమాధాన మిచ్చారని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ పాటిల్ పైవిధంగా చెప్పారు. నెహ్రూతర్వాతప్రధానిత్వం వహించుటకు ఇంతవరకే కొందరు పెనగులాట ప్రారంభించారు. ఇక నాకెక్కడ స్థానముంటుంది? నన్నెందుకు యీ విషయమై మీరు ప్రశ్నిస్తున్నారో బోధపడుటలేదని ఆయన చమత్కరించారు.

వచ్చేఎన్నికలతర్వాతరాష్ట్రముఖ్యమంత్రిత్వం

హైదరాబాదు, జులై 12: వచ్చే జనరల్ ఎన్నికల తర్వాత అర్హుడైన తెలంగాణ నాయకుడు ఎవరైనాయుంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావచ్చునని ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి నేడు విలేఖరులతో అన్నారు. "ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు పూర్వము ఆంధ్ర తెలంగాణ నాయకులమధ్య కుదిరిన ఒడంబడికలో యీ విషయమై ఏమీ లేకుండుట నిజమే. అయినా అర్హతగల తెలంగాణా నాయకుడుంటే ఆయన శాసనసభా నాయకుడుగా ఎన్నిక కావచ్చు. ఉప ముఖ్యమంత్రి పదవి ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలికి ఒక ఆచారమైంది కనుక యీ పదవి ముందుకూడ కొనసాగించబడుతుంది" అన్నారు శ్రీ రంగారెడ్డి.

ప్రెసిడెంట్ కెన్నడీ - పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ చర్చలు

అమెరికాకు పంచదార ఎగుమతి చేసే శాశ్వతదేశాలు

భారతదేశంకూడ ఆపట్టిలో చేర్చబడవచ్చునని శ్రీ ఎస్. కె. పాటిల్

న్యూఢిల్లీ, జులై 12

అమెరికాకు పంచదార సరఫరా చేయు శాశ్వత దేశాల పట్టిలో భారత దేశము కూడ చేర్చబడవచ్చునని నేడు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఆశాభావంప్రకటించారు.

తన అమెరికా పర్యటన విశేషాలను గూర్చి నేడిచట ఒక విలేఖరుల సమావేశములో మాట్లాడుచు యీ సంవత్సరాంతమున కాంగ్రెసు లెజిస్లేషన్ చేపట్టినప్పుడు భారతదేశాన్ని అమెరికాకు పంచదార సరఫరా చేయు శాశ్వత దేశాల పట్టిలో చేర్చుటకు అమెరికా పార్లమెంటు సభలు రెండున్నూ, పలుకుబడికల రైతులు ప్రయత్నించేందుకై చేయవలసిన పనియంతా చేశానని శ్రీ పాటిల్ చెప్పారు.

భారతదేశము ప్రతి సంవత్సరము అమెరికాకు 5 లక్షల నుండి 10 లక్షల టన్నుల పంచదార మేరకు ఎగుమతి చేయగలదని శ్రీ పాటిల్ ఆశించారు. వర్తమాన సంవత్సరములో భారతదేశము 225 వేల టన్నుల పంచదారను ఎగుమతి చేయాలని అమెరికా కోరింది. అయితే యితర దేశాలకు కేటాయించబడిన కోటాల ప్రకారము అవిఎగుమతిచేయలేకపోతే భారతదేశం ఎగుమతి చేయాల్సిన కోటా పెరుగవచ్చు. గత సంవత్సరం నిల్వల వల్ల, యీ సంవత్సరము అధికోత్పత్తి జరిగినందున భారతదేశములో పంచదార మిగులు చాలా యుంది. అమెరికా యితర దేశాల కన్నా హెచ్చు రేటు చెల్లిస్తుంది గనుక వీలయినంత వరకు అధికముగా అమెరికాకే ఎగుమతి చేయాలని భారతదేశము అభిలషించుచున్నదని శ్రీ పాటిల్ తెలిపారు. భారతదేశం పంచదార ఎగుమతి విషయమై ఇతర దేశాలతో కుదుర్చుకున్న ఒడంబడికలు శీఘ్రముగా అమలు పరచబడతాయని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ రు. 25 వేల టన్నుల ఎగుమతికై ఒడంబడిక కుదుర్చుకొని ఎగుమతి చేయుటలో భారతదేశము జాప్యము చేయుచున్నదని పాకిస్తాన్ చేసిన ఆరోపణను ప్రస్తావించగా ఆహారశాఖ కార్యదర్శి కల్పించుకొని జాప్యమేమీ జరుగదని త్వరలో ఎగుమతి ప్రారంభమౌతుందని తెలిపాడు.

అమెరికా యితర దేశాలకు ఎగుమతి చేసిన తర్వాత గూడా నిలువయుండు పంచదార నేవిధంగా ఖర్చు చేయుటకు ప్రభుత్వము సంకల్పించిందని అడుగగా దేశములో దాని వినియోగం పెరుగుతుందని ఆయన చెప్పారు.

ప్రపంచ దేశాలన్నిటిలో భారతదేశము పంచదార ఉత్పత్తిలోనే కాక వినియోగములో కూడా గొప్ప దేశమే. ప్రతి సంవత్సరము 8 నుండి 9 మిలియన్ల టన్నుల పంచదార ఉత్పత్తి జరుగుతుందని, అందు దాదాపు 8.1 శాతము దేశములోనే వినియోగమౌచున్నదని శ్రీ పాటిల్ అన్నారు.

ఈ సంవత్సరము ఆహారోత్పత్తి కూడ మెరుగుగానే యున్నందున కనీసము యీ సంవత్సరము దిగుమతి చేసుకునే అవసరము లేదని, అయినా వర్తమాన సంవత్సరాన్ని స్టాండర్డు సంవత్సరముగా తీసుకో వీలు లేదని, అందుకు కనీసము 10 సంవత్సరాల పరిస్థితులను పరిశీలించాలని, అప్పుడుగాని ఆహారోత్పత్తిని పెంచాలో లేదో తేటపడదని ఆహార మంత్రి తెలిపారు.

తాను వాషింగ్టన్‌లో నున్నప్పుడు పి. ఎల్. 418 ఒడంబడికను గూర్చి, గత సంవత్సరము గోధుమను కొనుటకు జరిగిన ఒడంబడికను గూర్చి కార్యదర్శుల స్థాయిలో చర్చలు జరిగినవని, భారతదేశము ఒడంబడికలో అంగీకరించినట్లు 4 లక్షల టన్నులను ఖరీదు చేయదని అమెరికాకు తెలియజేశానని, అందుపై అమెరికా అధికారులు భారతదేశము పట్ల సానుభూతినే చూపారని శ్రీ పాటిల్ అన్నారు.

.....

పూనా నగరం జలమయం

6 వేల మందికి నిరాశ్రయత

పూనా, జులై 12

పూనా నగర మధ్యంగా ప్రవహిస్తున్న ముత్తానది నీటి మట్టం ప్రమాద స్థాయిని నేడు దాటింది. వరదనీటితో పూనాలోని పల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోగా దాదాపు 6 వేల మంది తక్షణమే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోవాల్సి వచ్చింది

పూనాలో పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయం మూసివేయబడ్డాయి. ప్రభుత్వోద్యోగులకు సెలవు ఇవ్వాల్సిందిగా అన్ని కార్యాలయాలకు ఆదేశించబడింది. పన్ షెట్ డాంకు గండిపడి నీరు ఖడక్‌వాసలా డాంలోకి ప్రవేశిస్తుందన్న భయంతో ఖడక్‌వాసలా డాం నీరు ముత్తానదిలోకి విడువడంతో వర్షంలేకపోయినా నేడు నది వరదమట్టం పెరిగిపోయింది.

అధికారులు సహాయకార్యక్రమాలను పర్యవేక్షిస్తూ నగరంలో పర్యటిస్తున్నారు.

వరద ప్రమాదాల్లో 'గ్రుడ్డిలో మెల్ల'

న్యూఢిల్లీ, జులై 12

ఈ యేడాది వివిధ రాష్ట్రాలలో సంభవిస్తున్న వరద ప్రమాదాల్ని గురించి కేంద్రాహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఒక ప్రకటనచేస్తూ వరదలు వచ్చిన ఏ రాష్ట్రంలోను-ఒక్క కేరళలో తప్ప-వంటకువచ్చిన పొలాలు మునిగిపోవడము సంభవించలేదనీ యిదేగ్రుడ్డిలో మెల్ల అనీ అన్నారు. కొన్ని కొన్ని ప్రాంతాల్లో యింకా విత్తటమే జరుగలేదట.

...—

వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు టికెట్లు కేటాయింపు

హైద్రాబాద్, జులై 12

రానున్న జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులకు టికెట్లు యిచ్చేటపుడు గత ఎన్నికలో వారేనియోజక వర్గంనుండి ఎన్నుకోబడినారో అదే నియోజక వర్గంనుండి పోటీ చేయుటకనుమతించాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటి నిర్ణయించినట్లు న్యూఢిల్లీనుండి యిచటికందిన ఒక సమాచారాన్నిబట్టి తెలిసింది.

కాశ్మీర్ సమస్య, పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం పై

వాషింగ్‌టన్, జులై 12

పాక్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ నేటి ఉదయం ప్రెసిడెంట్ కెన్నడీతో పాకిస్తాన్‌కు యునైటెడ్ స్టేట్సు యిచ్చే ఆర్థిక సహాయము మరియు కాశ్మీర్ సమస్యపై సంప్రతింపులు జరిపారు.

యునైటెడ్ స్టేట్సునుండి పాకిస్థాన్ ఇంకా అధిక ఆర్థికసహాయం కావాలని కోరుతున్నది. ఈ అంశమే ఉభయ దేశాల సంబంధాలు తమధ్య కొంత చెడటానికి కారణమైంది. తాము ఇంత నమ్మిన ఐటుగా ఉన్నా తటస్థ దేశాలకు ముఖ్యంగా ఇండియాకు ఎక్కువ ఆర్థిక సహాయాన్ని యునైటెడ్ స్టేట్సు ఇస్తున్నదని అయూబ్ ఖాన్ పలుమార్లు తన అక్కసు వెళ్ళబోశాడు. కాశ్మీర్ సమస్య విషయములోగూడా పాకిస్తాన్ యునైటెడ్ స్టేట్సు సహాయాన్ని కోరుతున్నది.

వీరు జరిపిన సంప్రదింపులలో పాకిస్తాన్ వైపున విదేశాంగ మంత్రి మంజూర్ ఖాదిర్, ఆర్థికమంత్రి మహమ్మద్ షోయిబ్, పాకిస్తాన్ రాయబారి అజీజ్ అహ్మద్, పాక్ విదేశాంగవ్యవహారాల కార్యదర్శి పాల్గొనగా అమెరికా వైపున కెన్నడీతో పాటు డీన్ రస్క్, సెక్రెటరీ ఆఫ్ స్టేట్సు, ఫిలిప్స్ టాల్‌బాట్ సమీప ప్రాచ్య వ్యవహారాల అసిస్టెంటు సెక్రెటరీ విలియం లోన్‌టిర్, పాకిస్తాన్‌లో యు ఎస్. రాయబారి పాల్గొన్నారు.

నిన్న అతర్జాతీయ సమస్యలపై ప్రెసిడెంట్ కెన్నడీ పాక్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ రెండుగంటల సేపు చర్చజరిపారు. వీరు బెర్లిన్ జర్మనీసమస్య కమ్యూనిస్టు చైనా లావోస్ ఆగ్నేయాసియా భద్రత మొదలగు అంశాల సమీక్షించారు.

ఉభయుల సమావేశానంతరము ప్రెసిడెంట్ కెన్నడీ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సంప్రదింపులు చాలా ఉపయోగకారిగా సాగాయని అన్నారు. పాక్ అధ్యక్షుడు తమ మూడురోజుల అమెరికా పర్యటనలో ప్రెసిడెంటు కెన్నడీని కలువడం ఇదే ప్రథమపర్యాయం.

— —

అంధులకు దోవ చూపించే కుక్కలు

లండన్, జులై 12

అంధులకు సహాయపడే సంఘము వాలూకు కుక్కలు బ్రిటన్‌లో చాలా మంది అంధులకు సహాయపడుతున్నవి. రాంక్ పైర్‌లోని బాల్టన్‌లో ఆసంఘం ఆధ్వర్యాన మూడవ కేంద్రమును ఈ నెలలో ఏర్పాటుచేసి కుక్కలచేత పనిచేయించుకునే పద్ధతులను 24 అంధులకు నేర్పుతారు. వాలుగవ కేంద్రం ఫ్లాన్లెండ్‌లో ఏర్పాటవుతుంది. 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నది. ఆసంఘం. 700 మంది అంధులకు కుక్కలు సాయపడుతున్నవి.

జరా పానీ పిలావో

హైద్రాబాద్, జూలై 12

కార్పొరేషన్ సమావేశంలో ప్రసంగిస్తున్న సభ్యుని గూర్చి మరొక సభ్యుడు జరా పాం పిలావో (కొద్దిగా నీరు త్రాగి చండి) అని అనడం వెటకారముగా ఉన్నదనిచెప్పి పది నిముషాలసేపు పలువురు సభ్యులు తమ ఆక్షేపణను తెలుపడంతో గందరగోళస్థితి ఏర్పడింది.

ప్రతిత్వ ప్రతిపాదనకు అనుకూలముగా వి. జి. వీరేశం (సికింద్రాబాదు) హైద్రాబాద్ నగర కార్పొరేషన్ సమావేశములో మాట్లాడుతుండగా మేయర్ ఆతని బిగ్గరగా మాట్లాడుమనిలోరారు. దీనిపై సత్యనారాయణశాస్త్రి (కాం) కొద్దిగా నీరు త్రాగించండి అని అన్నారు. శ్రీ శాస్త్రి తమ మాటను ఉపసంహరించుకున్న తర్వాత సభా కార్యక్రమం కొనసాగింది.

— — —

కువైత్ నుండి బ్రిటిష్ బలాల తగ్గింపు

లండన్, జులై 12

కువైత్‌లోగల బ్రిటన్ సైనికదళాలలో కొన్ని వెంటనే తగ్గించబడుతున్నటుల బ్రిటిష్ రక్షణమంత్రి నేడు ప్రకటించారు.

— —

కేంద్ర విద్యామంత్రి శ్రీమాలి రాక వాయిదా

హైద్రాబాదు, జులై 12

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి 14వ తేదీన హైదరాబాదుకు రావడం లేదు. అందువల్ల హిందీప్రచారసభ కాన్వొకేషన్ తదితర కార్యక్రమాలు రద్దుచేయబడినవి.



నేషనల్ సేవింగ్ రాష్ట్ర సలహాబోర్డు సమావేశం సెక్రెటేరియట్‌లోని కమిటీ హాలులో 12 వ తేదీన ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగింది.

కాశ్మీర్‌పై ఇండియా హక్కు తిరుగులేనిది

అందుకే పాకిస్తాన్ ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి తీసుకోపోలేదు

వాషింగ్టన్, జులై 12

కాశ్మీర్ రాష్ట్రంపై భారత దేశానికిగల సార్వభౌమాధికారాలు సర్వజనవిదితం. భారతదేశంలో కాశ్మీర్ లీనీకరణ చట్టరీత్యా నిర్నిబద్ధంగా జరిగిపోయింది. దీనిని పాకిస్తాన్ ఎరిగి ఉన్నందుననే అది ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం ముందుకు తీసుకోలేకపోతున్నది.

పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ ఇక్కడికి వచ్చిన సందర్భంగా భారత రాయబార కార్యాలయం కాశ్మీర్‌పై విడుదలచేసిన ఒక కరపత్రంలో పై అంశం స్పష్టం చేయబడింది. పాకిస్తాన్ పూర్వ ప్రధానులయిన ఫెరోజ్‌ఖాన్ నూన్ ఐ. ఐ. చుంద్రిగర్‌లు ఇందువల్లనే ఈవివాదాన్ని ప్రపంచన్యాయస్థానానికి తీసుకోవెళ్ళలేదని 1957లో లండన్ టైమ్స్ పత్రిక వెల్లడిచేసిందని ఈ పత్రంలో సూచింపబడింది.

నేడు ప్రెసిడెంట్ అయూబ్, ప్రెసిడెంట్ కెన్నడీ కాశ్మీర్ సమస్యను చర్చించనున్నారు కావున ఈ తరుణములో కాశ్మీర్ యొక్క యుదార్థ పరిస్థితిని తెలియచేస్తూ ఒక కరపత్రాన్ని భారత రాయబార కార్యాలయం వారు విడుదలచేశారు.

.....

ఏలేశ్వరం వద్ద త్రవ్వకాలు

హైదరాబాదు, జులై 12

ఏలేశ్వరం వద్ద చారిత్రక అవశేషాలకై త్రవ్వకాల జరుపడానికి భారత ప్రభుత్వాన్ని రు. 1.32 లక్షలుకోరడమైనది. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఇక్కడ త్రవ్వకాల జరిపేందుకు రు. 1 లక్ష మంజూరు చేసినది.

.....

వాతావరణ వివరాల తెలిపే ఉపగ్రహ ప్రయోగం

ఫ్లోరిడా, జులై 12

మేఘాలు ఏర్పడడాన్ని యితర వాతావరణసమాచారాన్ని రేడియో ఫొటోగ్రాఫుల ద్వారా తెలిపే ఉపగ్రహాన్ని యునైటెడ్ స్టేట్సు నేడు రోదసిలోనికి వదలింది.

కాసబ్లాంకా వద్ద విమానం కూలి 72 మంది మరణం

కాసబ్లాంకా, జులై 12

జెకోస్లావేకియా విమానం ఒకటి యీ వేళ కాసబ్లాంకావద్ద కూలిపోయిన ప్రమాదంలో 72 మంది చనిపోయారు.

ఈ విమానంలో ప్రయాణము చేస్తున్నవారు మొత్తం 72 మంది అనీ కాగా ఎవ్వరూ బ్రతుకలేదనీ తొలి వార్తలవల్ల తెలుస్తున్నది.

ప్రమాదానికి గురైన ఈ విమానం రష్యాలో తయారయిన ఇల్యూషిన్ విమానం. ఇది ప్రేగ్‌నుండి గినియా రాజధాని కొనాక్రీకి ప్రయాణంచేస్తూ కాసబ్లాంకాకు 6 మైళ్ల దూరంలో కూలిపోయింది

— —

బ్రిటిష్ మంత్రి ధార్నీక్రాఫ్ట్ రాక

ఐరోపా ఉమ్మడి మార్కెట్ సమస్యలపై చర్చలు

న్యూఢిల్లీ, జులై 12

బ్రిటిష్ మంత్రి పీటర్ ధార్నీక్రాఫ్ట్ యీ ఉతయం న్యూఢిల్లీకి వచ్చారు. ఐరోపా ఉమ్మడి మార్కెటులో బ్రిటన్ చేరదలిచేట్లయితే ఇండియాకు ఏర్పడే సమస్యల్ని గురించి తాను భారత ప్రభుత్వ మంత్రులతో చర్చించగలవని ధార్నీక్రాఫ్ట్ అన్నారు.

ధార్నీక్రాఫ్టు నేడు రావల్పిండి నుండి ఢిల్లీకి చేరాడు. పాకిస్తాన్ అధికారులతో తాను జరిపిన చర్చల సరళిని గురించి ఆయన ఏమీ చెప్పలేదు.

పాలం విమానాశ్రయంలో కేంద్ర మంత్రి శ్రీ కె సి. రెడ్డి ఆయనకు స్వాగతమిచ్చారు.

ధార్నీక్రాఫ్టు శనివారం వరకూ ఢిల్లీలో ఉండి జులై 16న (ఆదివారం) బ్రిటన్‌కు ప్రయాణమై వెళ్తారు.

రాష్ట్ర యింజనీర్ల సంఘ నూతన కార్యవర్గం

హైద్రాబాదు, జులై 12

ఇంజనీర్లు యెదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించుటకు ప్రత్యేక సంఘాన్నొక దానిని నియమించవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ రాష్ట్ర యింజనీర్ల సంఘ వార్షిక సమావేశంలో ఒక తీర్మానం చేసింది. జీతాల స్కేళ్ళను నిర్ణయించటంలోను ఉద్యోగాలనుక్రమబద్ధంచేయటంలోను జరుగుతున్న ఆలస్యాన్ని యీ సంఘం పరిశీలించాలని తీర్మానంలో పేర్కొనబడినది

రాష్ట్ర యింజనీర్ల సంఘ 5 వ వార్షిక సభలు మొన్నటితో ముగిశాయి. ప్రభుత్వ సరంగా నెలకొల్పబడే భారీపరిశ్రమలకు చెందిన సివిల్ వర్క్సుకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహణ బాధ్యతను పబ్లిక్ వర్క్సుశాఖకు ఒప్పచెప్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ యింజనీర్లసంఘం మరో తీర్మానం చేసింది.

అనంతరం రాష్ట్రయింజనీర్ల సంఘ నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో యీక్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు వాసిరెడ్డి సూర్యనారాయణ, డి.వి. ఎన్. రాజు, యం.వి.సూర్యప్రకాశం. ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు డి. ఎస్. కె, మూర్తి, జి. వేంకట్రామయ్య, డి ఏ. సుబ్రహ్మణ్యం.

—...

శ్రీ నెహ్రూ ఢిల్లీ ప్రయాణం

జబల్పూర్, జులై 12

నిన్న నేడు జబల్పూర్‌లో ఉండి ప్రధాని శ్రీ నెహ్రూ వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం యీ మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

మరో ప్రధాన పోర్టుఫోలియో తెలంగాణ వారికి ఇవ్వాలి

ఉపముఖ్యమంత్రి శ్రీకొండా వెంకటరంగారెడ్డి ప్రకటన

హైద్రాబాద్, జులై 12

తెలంగాణా ప్రాంతీయ సంఘం అవసరమని భావించేంత వరకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడేముందు చేసుకున్న పెద్ద మనుష్యుల ఒప్పందం అమలులో ఉండగలదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి రంగారెడ్డి నేడు తెలిపారు.

శ్రీ రంగారెడ్డి నిన్న ఢిల్లీ నుండి తిరిగి వచ్చారు. అక్కడ వారు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రి, రైల్వేలమంత్రి తదితర నాయకులను కలసి వచ్చారు. తాము ఢిల్లీలోని అగ్రనాయకులతో ఆంధ్రప్రదేశ్ ఆంతరంగిక వ్యవహారాల చర్చించామని వానిని బహిరంగ పరచడం అంత మంచిదికాదని అన్నారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, పెద్దమనుష్యుల ఒప్పందాన్ని అనుసరించి మంత్రి మండలిలోని ఐదు ప్రధాన శాఖలగు హోం, ఫైనాన్స్, రెవెన్యూ, ప్లానింగ్ డెవలప్‌మెంట్‌లలో రెండు తెలంగాణా మంత్రులకు ఇవ్వాల్సి ఉన్నదని ఇప్పుడు ఒక్క రెవెన్యూ పోర్టుఫోలియో మాత్రమే తెలంగాణా మంత్రికి కలదని శ్రీ రంగారెడ్డి తెలిపారు. తాము ఈ విషయమై ఇంకా ముఖ్యమంత్రితో సంప్రదించలేదని వారు ఈ ఒప్పందాన్ని అనుసరించి ప్రధాన శాఖలలో మరొక దానిని తెలంగాణా మంత్రులకు ఇవ్వగలరని తాము ఆశిస్తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ఐదేళ్ళవరకు తెలంగాణాప్రాంతంలో ముల్కీలకే ఉద్యోగాల ఇవ్వాలనే నిబంధనమాత్రం అమలులో ఉంటుందని పెద్ద మనుష్యుల ఒప్పందము మాత్రం తెలంగాణా ఎం.ఎల్.ఎలు కోరినంతకాలము ఉండగలదన్నారు. ప్రాంతీయ కమిటీ ఎప్పటికీ ఉండవలసినదేనన్నారు. విద్యాసంస్థలలో వెనుకబడిన తరగతులు హరిజనులు తదితర వర్గాలకు రిజర్వేషన్ 25 నుండి 88 శాతానికి పెంచాలన్న ఇటీవలిప్రభుత్వ జి.ఓ.ను ప్రాంతీయ కమిటీ అంగీకరించలేదని తెలిపారు.

తెలంగాణాలో ఆంధ్రప్రాంతము వారు భూములు కొనడాన్ని నిషేధించడానికి ఒక శాసనాన్ని చేయాలని మంత్రి మండలి నిర్ణయించిందని శాసనసభలో ప్రవేశ పెట్టడానికి తాము ఒక ముసాయిదా బిల్లును సిద్ధం చేశామన్నారు. తెలంగాణాలో మద్యనిషేధము అమలు జరుగవలసిన దేనని మద్యనిషేధము అమలు వల్ల వచ్చే రు. 9 కోట్ల నష్టానికి ప్రత్యామ్నాయ ఆదాయమార్గాల ఆలోచించాలని శ్రీ కె. వి. రంగారెడ్డి అభిప్రాయ పడినారు. గీతపారిశ్రామికులకుగూడా ఇతర ఉద్యోగ అవకాశాలు చూపించాలని అన్నారు.

వచ్చే శాసనసభ సమావేశములో కౌలుదారీ బిల్లు ప్రవేశపెట్టబడే అవకాశము లేదని ఇంకా సెలక్టుకమిటీకి రిపోర్టును అందజేయలేదని తెలిపారు.

కాంగ్రెసు అధ్యక్షుని ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల పర్యటన గూర్చి ప్రశ్నింపగా కాంగ్రెసు వాదులలో ఐక్యతకు గాను అనుకూల్యాన్ని సృష్టించిందన్నారు.

శ్రీ రంగారెడ్డి తాము మెడ్చల్ నియోజకవర్గం నుండి వచ్చే ఎన్నికలలో శాసనసభకు నిలబడుతున్నటుల తెలిపారు.

వ్యవసాయ పట్టుబద్రుల్లో 'బాబు'ల మనస్తత్వం పోవాలి

కళాశాలలు గ్రామప్రజలకు కూడ అధునాతన వ్యవసాయపద్ధతులను తెలుసుకొను అవకాశం కల్పించాలని శ్రీనెహ్రూ ఉద్బోధ

జబల్‌పూర్, జులై 12

భారతదేశంలో ప్రతి వ్యవసాయ కళాశాల గ్రామాలలో నివసించు రైతులతో సంబంధాలు కలిగియుండి వారికి అధునాతన వ్యవసాయ పద్ధతులను గూర్చి తెలుసుకొను అవకాశం కల్పించాలని నేడు జబల్‌పూరులో వ్యవసాయ కళాశాల నారంభిస్తూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సూచించారు.

వ్యవసాయ కళాశాలలు గొప్ప గొప్ప భవనాలను, విలువైన పరికరాలను కలిగియుండి రెండు, మూడు వందల విద్యార్థులకు శిక్షణ నిచ్చినంత మాత్రాన సరిపోదు. చుట్టుపట్టు గ్రామాల రైతులతో సదా సంబంధాలు కలిగియుండి వారు కళాశాలకు వచ్చి అచట చేయబడు పరిశోధనలు, తదితర అంశాల నుండి లాభంపొందేందుకై కళాశాలలు ప్రోత్సహించాలి. అపుడపుడు రైతులకు వ్యవసాయ సాంకేతికవిషయాలనుగూర్చి బోధనా తరగతులుకూడ యేర్పాటు చేయాలని శ్రీ నెహ్రూ అన్నారు.

"భారతదేశంలో వ్యవసాయ కళాశాలల విద్యార్థులు పట్టభద్రులైన తర్వాత కార్యాలయాల్లో "బాబు"ల వలె కూర్చొ జూచు మనస్తత్వానికి స్వస్తి చెప్పాలి. బాబులకాలం పోయింది. దేశ భవిష్యత్తు క్షేత్రాలలో ఫ్యాక్టరీలలో స్వయంగా పని చేయునట్టి వ్యవసాయ పట్టభద్రులు, ఇంజనీర్లచేతిలో వుంది. వ్యవసాయ పట్టభద్రులు భూమినిదున్నుట. విత్తుట, పైరుకోత మొదలగు విషయాలే గాక పాలుపిదుకుటనుకూడ నేర్చుకోవాలి" అన్నారు శ్రీ నెహ్రూ.

నవీన పంథాలో క్షేత్రాల సభివృద్ధి పరచుటకు శిక్షణానంతరం వ్యవసాయ పట్టభద్రులకు ప్రభుత్వం భూమినిస్తుందని ముఖ్య మంత్రి ఖట్టూ అన్న మాటలను ప్రస్తావించి అలాగైనచో యీపట్టభద్రులు జమీందారుల వలె తయారౌతారని, అట్టివారి

(చివర పేజీ చూడుడు)

సచివాలయ భవన నిర్మాణ సమస్య

బేగంపేటలో కూడదని హైదరాబాదు కార్పొరేషన్ తీర్మానం

26 గురు సభ్యుల వాకౌట్

హైద్రాబాద్, జులై 12

బేగంపేటలో సెక్రెటేరియట్ భవననిర్మాణం కూడదని కోరుతూ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నేటిరాత్రి ఒక తీర్మానాన్ని ఆమోదించినది

మునిసిపల్ కార్పొరేషన్ సమావేశానికి మేయర్ అధ్యక్షతవహించాడు

జంటనగరాల ప్రజలను విడదీయడానికై ఈసమావేశంలోప్రయత్నాలు జరిగాయని అందువలన తీర్మానంపై ఓటింగులో తాము పాల్గొనదలవడం లేదని సికింద్రాబాద్‌కు చెందిన 25 గురు సభ్యులు వాకౌట్ చేశారు. ఇందులో ఇరువురు మహిళలు గూడా కలరు.

హైద్రాబాద్‌నుండి ఎన్నికయిన కాంగ్రెసుసభ్యుడు శ్రీ రామమూర్తి నాయుడు గూడా వాకౌట్ చేశాడు హైదరాబాదు సికింద్రాబాదు నగరాల లీనీకరణ జరిగేప్పుడు సికింద్రాబాదు ప్రజల భావాలకు మొన్నెకలుగనివ్వరాదని ఒక ఏర్పాటు జరిగినదని, ఈ తీర్మానాన్ని ఓటుకుపెట్టకుండా సభ అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలుపుటకు మారుగా ఓటుకు పెట్టుతున్నందుకు తను ఆక్షేపణను తెలుపుతూ శ్రీ నాయుడు వాకౌట్ చేశారు.

తీర్మానముపై 47 గురు అనుకూలముగా ఓటుచేశారు. 6 గురు తటస్థముగా ఉండిపోయారు. రెండురోజుల పాటు కార్పొరేషన్ ఈ తీర్మానంపై చర్చజరిపింది.

బనారసీలాల్ గుప్త ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలముగా 27 గురు సభ్యులు మాట్లాడగా బేగంపేటలో సచివాలయం నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరుస్తూ 6 గురు మాట్లాడారు.

జాతీయ రక్షణ పరిషత్తు

అభ్యర్థుల ఎన్నికకై కేంద్రసర్వీసు కమిషను పరీక్ష

న్యూఢిల్లీ, జులై 12

జాతీయ రక్షణ పరిషత్తులో 1962 జులై నెలలో ప్రారంభమయ్యే కోర్సులో చేరగోరే అభ్యర్థుల ఎన్నిక నిమిత్తమై కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషను డిసెంబరు 27, 28వ తేదీలలో కొన్ని నిర్ణీత కేంద్రాలలో సైనిక, నావిక, వైమానిక దళాలు అన్నింటికి సంబంధించి ఉమ్మడిగా ఒకపరీక్ష పెడుతుందని మొన్న వెలువడిన ఒక పత్రికా ప్రకటనలో రక్షణ మంత్రిత్వశాఖ తెలియ జేసింది.

అభ్యర్థులు అవివాహితులైన పురుషులై వుండాలి. వారు మెట్రిక్యులేషను పరీక్షలో లేదా దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. 1946, జనవరి 2వ తేదికంటె ముందుగా గాని 1947 జులై 1వ తేదీ తర్వాతగాని పుట్టిఉండకూడదు. ఏసందర్భములోకూడా వయః పరిమితికి సంబంధించిన యీ నిబంధన సడలించదు

అభ్యర్థులు దరఖాస్తు ఫారాలు ఇతర వివరాలు తమకు దగ్గరగా ఉన్న రిక్రూటింగు ఆఫీసుకుగాని, జాతీయ విద్యార్థి సైనిక దళ కేంద్రాలకు గాని వ్రాసి ఉచితముగా తెప్పించుకొనవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు కమిషనుకు 1961 ఆగస్టు 28వ తేదీలోగా అందాలి.

ఆర్టిసిల్కు పంపిణీ

మాస్టర్ వీవర్లకు అన్యాయం జరుగుతున్నదని ముఖ్యమంత్రికి మెమోరాండం

హైదరాబాదు, జులై 12

కడపజిల్లా చేనేత మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ తరపున ముప్పదిమంది ప్రతినిధులు శ్రీయుతులు చిల్లా లక్ష్మీనారాయణ శ్రీ ఎం. వోబుల్ రెడ్డి నాయకత్వాన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కలిసి 11 వ తేదీన మెమోరాండం సమర్పించారు. ఈ ప్రతినిధి వర్గము మంత్రి శ్రీ సత్యనారాయణ రాజును కూడా కలిసి వారి కష్టాలు వివరించారు.

మెమోరాండంలో క్రిందివిషయములున్నవి: ప్రస్తుతము ఆర్టిసిల్కు నుచేనేత డైరెక్టర్ మాస్టరు వీవర్లకు పంపకం చేయుచుండిరి. కాని రెండు మాసములనుండిలఘుపరిశ్రమలమంత్రి జోక్యంవల్ల తెలంగాణా చేనేత సహకార సంఘానికి ఆర్టిసిల్కు వేయబడుతున్నది. పైబడి 30 శాతం లాభమునకు వారుఅమ్ముతూ మాస్టర్ వీవర్లకు హానికలిగించుచున్నారని ముఖ్య మంత్రికి సమర్పించిన మెమోరాండంలో ఉంది. ఈ విషయాలను గురించిన కష్టాలు చెప్పుకొనడానికి మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్‌ను కలువబోగాఆయన ఎట్టి శ్రద్ధగాని కనబరచలేదట.

ముఖ్యమంత్రి ప్రతినిధివర్గమువారు చెప్పినవిషయాలు సావధానముగావిని న్యాయం కలుగునట్లు చూస్తానని చెప్పినారు. మంత్రి శ్రీ సత్యనారాయణ రాజు కూడా యీవిషయాల్ని ముఖ్యమంత్రి దృష్టికి తేగలనన్నారు.

అనిల్ బేరింగ్ స్టోర్స్
163, నారాయణ్ ధారువిధి,
బొంబాయి-3.
ఫోన్:23552. గ్రామ్స్:ఫీఫ్ స్టోర్స్

అధికారము పొందిన స్టాకిస్టులు
ఎస్.కె.ఎఫ్ & ఎన్.బి.సి. బేరింగ్స్
ఇంగ్లీషులో సంప్రదించండి.

8 వ సంయుక్త వారం!
మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు
జూపిటర్స్:
కత్తి పట్టిన రైతు
తా॥ ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి. మధురం.
రాహత్ రీగల్
ముషీరాబాద్ ఖైరతాబాద్
ఆటలు: 6-00, 9-30 గం॥
సెలెక్ట్ - బొల్లారం
ఆటలు: 3-30, 6-00, 8-30 గం॥
అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

స్వస్తి శ్రీ సం॥ ఆషాఢ శు॥ పాడ్యమి రా. 2-56 పునర్వసు ప. 1-41 రా. వ 10-40 మొ: 12-28 వరకు (శాలివాహన శకము: 22-4-1883) 13-7-1961 గురువారము

"జ్ఞానధ్యాన పరాయణులై న మహాత్ములు జితేంద్రియత్వ మహితులై ద్వానిం బొందిన మరలరు, వాని శరణుఁ జొచ్చి బ్రదుకు వాఁడ సుకృతినై;

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

13 జులై 1961 గురువారము

రాజధానిలో జాతీయ గ్రంథాలయము

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ ఆవరణలో నిర్మించిన నూతన భవనమునకు ప్రారంభోత్సవము యీవారము జరిగినది. గడచిన కొన్ని సంవత్సరాలలో యీ కేంద్ర గ్రంథాలయ అభివృద్ధిని గూర్చి తీసికొనిన శ్రద్ధ ప్రశంసనీయమై యున్నది. ఈ నూతన భవన నిర్మాణము ఫలితముగా కేంద్ర గ్రంథాలయపు వసతి అవసరాలు తీరగలవని భావించుచున్నాము. ఈ సందర్భమున జరిగిన సభకు రాష్ట్ర విద్యా మంత్రిగారు అధ్యక్షత వహించగా, ముఖ్య మంత్రిగారు నూతన భవనానికి ప్రారంభోత్సవము గావించినారు. ఈ సందర్భమున యీ ఉభయులు గావించిన ప్రసంగాలు మన రాష్ట్రములోని గ్రంథాలయోద్యమ ప్రగతిని సమీక్షించి, మన అవసరాలను పేర్కొనినవి. స్వయముగా ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్యగారు తమ ఉపన్యాసములో విలువగల సూచనలను గావించియున్నారు. ఇందులో ముఖ్యమైనది హైదరాబాదు జాతీయ గ్రంథాలయ స్థాపన ఆవశ్యకత. దినదిన ప్రవర్ధమానముగా అభివృద్ధి పొందుచున్న హైదరాబాదు నగరములో జాతీయ గ్రంథాలయ స్థాపన మిక్కిలి అవసరము. ప్రస్తుతము రాజధానీ నగరములో ఉత్తమ కళామందిరము మరియు ప్రశస్తమైన వస్తు ప్రదర్శనశాల, జంతు ప్రదర్శనశాలల నిర్మాణము యేర్పాటులు జరుగుచున్నవి. ఈ యేర్పాటులు త్వరలో పూర్తి కాగలవు. వీనితో పాటు జాతీయ గ్రంథాలయము కూడ నగరములో యేర్పాటు కావలసి యుండును.

ముఖ్య మంత్రి గారు తమ ప్రసంగములో జాతీయ గ్రంథాలయ స్థాపన విషయమై కేంద్ర ప్రభుత్వమును కోరినప్పటికిని, కేంద్ర ప్రభుత్వము యీ కోరికను యిప్పటి వరకు తీర్చలేదని వెల్లడిచేసినారు. ఈవిధమైన అశ్రద్ధను కేంద్ర ప్రభుత్వము ఎందుకు చూపినదో తెలియదు. మరొక పర్యాయము యీ విషయమై కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్పుటకు రాష్ట్ర ప్రభుత్వము కృషి చేయగలదని ఆశించుచున్నాము. ఈవారము కేంద్ర విద్యా మంత్రి గారు హైదరాబాదు నగరానికి రానున్నారు. ఆ సందర్భమున వారితో సమక్షములో యీ విషయమై చర్చించవచ్చును. హైదరాబాదు నగర ప్రాధాన్యమును గుర్తించి, కేంద్ర ప్రభుత్వము త్వరలో యీ నగరములో జాతీయ గ్రంథాలయ స్థాపనకు కావలసిన చర్యలను తీసికొనగలదని ఆశించుచున్నాము.

విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు గారు ఆంధ్ర ప్రదేశులో గ్రంథాలయాల వ్యాప్తికి ప్రభుత్వము తీసికొనిన చర్యలను సమర్థవంతముగా వివరించినారు. మన రాష్ట్రములో సమగ్రమైన గ్రంథాలయ శాసనము కలదు. ఈ శాసనమునకు అనుగుణముగా జిల్లాలలోను, రాజధానీ నగరములో గ్రంథాలయ సంఘాలు నిర్మింపబడుచున్నవి. గ్రంథాలయాల పర్యవేక్షణాది వ్యవహారాల నిర్వహణకు ప్రత్యేక అధికారులు యుక్తులై నారు; గ్రంథాలయ సెస్ వసూలు చేయబడుచున్నది. ఈ చర్యల ఫలితముగా మన రాష్ట్రములో గ్రంథాలయోద్యమము సరియైన పద్ధతులలో అభివృద్ధి చెందగలదని ఆశించుచున్నాము. ఈ సందర్భమున మన విద్యా మంత్రిగారికి ఒకటి రెండు సూచనలు జేయుట మా కర్తవ్యమై యున్నది. నగరములోను జిల్లాలలోను మంచి గ్రంథాలయాలు కొన్ని శిథిలావస్థలో ఉన్నవి; కొంతమంది వ్యక్తులవద్ద ఉత్తమ గ్రంథాలయాలు ఉన్నప్పటికిని, యీనాటి పరిస్థితులలో వానిని సక్రమముగా నిర్వహించుట లేదని తెలియుచున్నది. కావున యీ శిథిల గ్రంథాలయాలను పునరుద్ధరించుటకును, వ్యక్తులవద్ద నున్న గ్రంథాలయాలు చెడిపోకుండునట్లుగా రక్షించుటకును కావలసిన యేర్పాటులను రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ చేయగలదని ఆశించుచున్నాము. తెలంగాణ ప్రాంతములో తాళపత్ర గ్రంథాలు కొందరు వ్యక్తుల వద్ద నున్నవి. ఇందులో ఉత్తమ గ్రంథజాలము కలదని మాకు నమ్మకముగా తెలిసినది. ఈ వ్యక్తుల వద్ద నున్న తాళపత్ర గ్రంథాలను సేకరించి కేంద్ర గ్రంథాలయములో నుంచుటకు కావలసిన యేర్పాటు చేయవలెనని మేము యీ సందర్భమున విద్యాశాఖను కోరుచున్నాము.

ఫీజుల హెచ్చింపు

న్యాయ కళాశాల విద్యార్థుల నిరసన

హైద్రాబాదు, జులై 12

న్యాయ కళాశాల విద్యార్థుల సంఘ సభ్యులు సంఘ అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి అధ్యక్షతన నిన్న సమావేశమై ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థులు చెల్లించవలసిన జీతాలను పెంపు చేస్తూ తీసుకొన్న నిర్ణయము పట్ల తమ అసమ్మతిని తెలుపుతూ ఒక తీర్మానంచేశారు.

జీతాలు యీ విధంగా హెచ్చించటము అన్యాయమని దీని వల్ల మధ్య తరగతి, తదితర వర్గాలకు చెందిన విద్యార్థులు యిబ్బందులకు గురి కావడము జరుగుతుందని తీర్మానంలో పేర్కొనబడినది.

నిన్న యీ రోజున విద్యార్థులు సమ్మె చేయాలని తమ కోర్కెలను అధికారులు అంగీకరించుటకై అంతా ఐక్యతగా వ్యవహరించాలని దానిలో కోరబడినది.

విమానంకూలి 18మంది మృతి

డెనావర్ (కాలరాడో), జులై 12

అమెరికన్ యునైటెడ్ ఎర్‌లైన్స్ డి. సి - 8 జెట్ విమానం నిన్న డెన్వర్ విమానాశ్రయంలో దిగబోతూప్రమాదానికి గురై మండిపోయినందున కనీసం 18 మందైనా చనిపోయి ఉంటారని అంచనా వేయబడింది

ఆ విమానంలో మొత్తం 116 గురు ప్రయాణం చేస్తున్నారు. గాయపడ్డవారి సంఖ్య 11 అని తెలిసింది. ఈ విమానంలో 7 గురు వైమానికులు కూడా ఉన్నారు.

చిత్రములో ఎడమనుండి కుడికి: ఫ్రాన్సులో అమెరికన్ రాయబారి సతీమణి శ్రీమతి గావిన్; డీగోల్ సతీమణి ప్రెసిడెంటు కెన్నెడీ; ప్రెసిడెంటు డీగోల్; కెన్నెడీసతీమణి; ఫ్రెంచి ప్రధాని భార్య మైకేల్ డెబర్ సతీమణి.

విజయవాడలో ఖాసా లైబ్రరీ, ప్రెస్ క్లబ్

స్మారక సభలో తీర్మానం

(స్వ. వి.)

విజయవాడ, జులై 12

స్వరాజ్య పత్రిక సంపాదకుడు సర్వతంత్ర స్వతంత్ర రచయితగా జీవితమంతా రాణించిన స్వర్గీయఖాసా సుబ్బారావుగారి పేర ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో, ఉస్మానియాయూనివర్సిటీతోబాటుగా జర్నలిజం కోర్సును ప్రారంభించి ప్రతి ఏటా పత్రికా విద్యావేత్తలచేత ఉపన్యాసపరంపరలను ఏర్పాటుచేయాలని ఆయా విశ్వ విద్యాలయాధికారులను కోరుతూ విజ్ఞాన భారతి అధ్వర్యములో జరిగిన "ఖాసా" స్మారకసభలోతీర్మానించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంఅధ్యక్షత వహించారు.

సమావేశకర్త శ్రీ ప్రకాశ చంద్రశతపథి స్వాగతం చెప్పారు. శ్రీమతి డాక్టర్ అచ్చమాంబ, శ్రీయుతులు నీలంరాజు వెంకటశేషయ్య, మోటూరి హనుమంతరావు, విద్వాన్ విశ్వం, మల్లెల శ్రీరామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

ఈ సభలో విజయవాడలోస్వర్గీయ ఖాసా పేరిట ఒక గ్రంథాలయాన్ని, ప్రెస్ క్లబ్ నూ స్థాపించాలనికూడా తీర్మానించారు. ఒక ఉపసంఘం నియమించారు.

మునిగిన పోర్చుగీసు నౌక

మృతుల సంఖ్య 257 అని అంచనా

జోహాన్స్‌బర్గ్, జులై 12

పోర్చుగీసు నౌక "శావే" గత శనివారం నాడు పోర్చుగీసు తూర్పు ఫ్రికాలోని మొసాంబిక్ తీరంలో సముద్ర మధ్య ముందు మునిగిపోయి దగ్గమైనప్రమాదంలోకనీసం 259మంది చనిపోయి ఉంటారని యిప్పుడు అంచనాలు వేశారు.

మొత్తంనౌకలో ఉన్న 550 మందిలో 291 మంది కాపాడబడ్డారు.

కువైత్ సమస్య

ట్యునీషియా మధ్య వర్తిత్వ సంఘం

ట్యునిస్, జులై 12

ఇరాక్‌కు కువైత్‌కు మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించేందుకై మధ్య వర్తిత్వం నెరపే నిమిత్తం ట్యునీషియా ప్రభుత్వం బగ్దాద్‌కు, కువైత్‌కు ఒక మధ్య వర్తిత్వ సంఘాన్ని పంపగలదని తెలుస్తున్నది. ఈమధ్య వర్తిత్వ సంఘం ట్యునీషియా స్టేట్ సెక్రటరీ సదోక్ మొకద్ద అధ్యక్షతన కొద్ది రోజుల్లో ప్రయాణమౌతుంది.

8 మంది సైనికాధికారులకు ఉరి శిక్షలు

ఫ్రెంచి మిలిటరీ న్యాయస్థానం తీర్పు

ప్యారిస్, జులై 12

ఇటీవలి అల్జీరియా విఫల విప్లవ నాయకులైన జనరల్ రావుల్ సలాన్, ఎడ్మండ్ జౌహాడ్, పాల్ గార్డీ మరి అయిదుగురు మాజీ జనరళ్ళకు ప్రత్యేక సైనిక న్యాయస్థానం ఉరి శిక్షలు విధించింది.

కేసు విచారణలోను, తీర్పు సమయంలోను నిందితులు హాజరు కాలేదు.

కల్లూరి చంద్రమౌళి.

అధ్యక్షులు శ్రీ కాళీ కృష్ణాచార్యులు మాట్లాడుతూ దేవాలయాలు దేశంలోఎంతఎక్కువకావాలో అంత చక్కగా అవి నిర్వహింపబడి దేశంలో ఆర్ష సంస్కృతి సంప్రదాయాలకు జీవంపోయాలనిఅన్నారు. మత సంబంధమైన చర్చలు పనికిరావని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

అనంతరం శ్రీ వరదాచార్యులు వందన సమర్పణ గావించారు.

... ...

డివిజనల్ ఎలక్ట్రిసిటి ఇంజనీరు శ్రీ అనంతప్పచెట్టి కరీంనగర్‌కు బదిలీ అయి వెళ్లుచున్న సందర్భంలో ఆతిథేయ సంఘంవారు వారికి వీడ్కోలు వారిస్థానంలో వచ్చిన శ్రీ ప్రతాప్ గారికి స్వాగతం ఏర్పాటుగావించారు.

శ్రీ మద్ది సుదర్శనం సభాధ్యక్షత వహించారు. శ్రీయుతులు మేడూరి వాగేశ్వరరావు ఎం. ఎల్. ఏ. (జిల్లా పరిషదుపాధ్యక్షులు) పచ్చిపులుసు సుబ్రహ్మణ్యం, కొత్త వేంకటేశ్వర్లు, రాచపూడి సుబ్బారావు ప్రభృతులు, ఉపన్యసించారు.

... ...

రోటరీక్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ హరివిఠల్ రావు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో సభజరిగింది: శ్రీ తెల్లాకుల జాలయ్య ఎం. ఎల్. ఏ. అధ్యక్షులుగా గలతమ చాక్షీనిడాఁహరి విఠల్ రావుకు అప్పగించారు. గత సంవత్సరం చేసినసేవను గూర్చి కార్యదర్శి శ్రీ ఎ. వాసుదేవరావు ఒక నివేదికను సమర్పించారు.

సచివాలయ సమస్య

కార్పొరేషన్ చర్చలో అనుకూలురు, ప్రతి కూలుర వివరాలు

హైద్రాబాదు, జులై 12

బేగంపేటలో సచివాలయ నిర్మాణ సమస్యను పరిశీలించడానికి నిన్న హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం జరుపగా సచివాలయ నిర్మాణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ శ్రీ బనారసీలాల్ గుప్త (కాం) ఒక తీర్మానం తెచ్చారు.

తీర్మానానికి అనుకూలముగా మాట్లాడినవారు: గులాంయాజ్దానీ, రామయ్యతోపి, డి. సత్యనారాయణ శాస్త్రి, సయ్యద్ అహ్మద్, శంకరయ్య, సిరాజుద్దీన్, యాదగిరి, కె.వి. నరసింహాచార్యులు, గజేశ్ సింగ్, జగజీవన్ ప్రసాద్, పండరినాథ్.

తీర్మానాన్ని వ్యతిరేకించి బేగంపేట స్థలాన్ని సమర్థించినవారు: వెంకట్రామారెడ్డి, వై. వెంకయ్య, కె. ఆర్. అబ్బయ్య, డి. జగదీశ్వర్, శ్రీమతి కున్వర్ రాణి.

బేగంపేటలో సచివాలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ మనోహర రావ్ సక్సేనా, ఎస్. వెంకటస్వామి, సి. ఎస్. నాయుడులతో కూడిన పౌర పరిపాలన సంఘ ప్రతినిధి వర్గము ఉన్నత కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్‌ని కలిసి ప్రజాభిప్రాయాలను తెలియబరిచింది.

బ్లాక్ స్థాయిలో ప్రచార కార్యక్రమం

నిర్వహించాలని నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షుని సలహా

నల్గొండ, జులై 12

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రెడ్డి అధ్యక్షతన యీనెల 10 న నల్లగొండ జిల్లాలోని సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు, ముఖ్య సేవికల సమావేశము యిక్కడ జరిగింది.

సమావేశంలో శ్రీ జి. ఎస్. రెడ్డి చేసిన అధ్యక్షోపన్యాసంలో బ్లాకులలో నిర్వహించబడే ప్రజాశిక్షణ పథకాలకు ప్రజల సహకారములభ్యమవటానికై వారికి బ్లాకులుచేసిన కృషి వివరించుటకు బ్లాకు స్థాయిలో ప్రచార కార్యక్రమము నిర్వహించవలసిన అవసరమున్నదన్నారు. పంచాయతీ రాజ్యలక్ష్యం జయప్రదం కావడానికి ప్రజలను కూడకట్టుకొని వారి సహాయ సానుభూతులను సాధించుటలో సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు నిర్వహించవలసిన పాత్ర ప్రధానమైనదని ఆయనపేర్కొన్నారు.

జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ అభ్యుదయ పథకాలకు చెందిన సమాచారమును తెలియచేయుటకై ఒక మాస పత్రికను నడుపుటకు జిల్లా పరిషత్తు నిశ్చయించిందని పరిషత్తు అధ్యక్షులు వెల్లడించారు.

తర్వాత జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ సి. వి. నరసింహారెడ్డి ప్రసంగించారు.

ఇంకా యీసమావేశంలో ప్రచార కార్యక్రమానికి ఉపయోగపడే చలన చిత్ర ప్రదర్శనాలు, సమాచారశాఖ కేంద్రాలు రేడియోగ్రామీణ గోష్ఠులు ప్రణాళికా గోష్ఠులు, పాటలు, నాటకాలు, సెమినారుల గురించి చర్చలు జరిగాయి. బ్లాకు స్థాయిలో సమాచార కేంద్రాన్ని నెలకొల్పాలనిదానిలో బ్లాకు అభివృద్ధిని తెలుపు చార్టులు, మ్యాపులు అమర్చాలని సమావేశంలో సభ్యులు సూచించారు.

జిల్లా పౌర సంబంధాలశాఖాధికారిని, జిల్లా పరిషత్తు డిప్యూటీ కార్యదర్శిని అన్ని కేంద్రాలకు వెళ్ళి అక్కడ జరిగిన కృషిని పేర్కొంటూ సమగ్రంగా నివేదికను అందచేయాలో సభ్యులచే కోరబడినది. విద్యార్థులనిలప్రణాళికా పథకాలపట్ల ఆసక్తిని పెంచుటకై హైస్కూళ్ళలో ప్రణాళికా పథకాలను గురించిన గోష్ఠులను యేర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానం చేయబడినది.

సూడాన్‌లో రాజకీయ నాయకుల అరెస్టులు

కెయిరో, జులై 12

సూడాన్ సాయుధ దళాల సుప్రీం కౌన్సిల్ ఉత్తర్వుల ననుసరించి నిన్న యిద్దరు మాజీ ప్రధానులతో సహా 15 మంది ప్రముఖ సూడాన్ రాజకీయ నాయకులు అరెస్టుచేయబడ్డారు. సమావేశాలు, ప్రదర్శనలూ నిషేధిస్తూ కూడా ఉత్తర్వులు జారీచేయబడ్డాయి.

1958 లో అధికారాన్ని స్వాధీనపరచుకొని పార్లమెంటును రద్దుచేసిన ప్రెసిడెంటు ఇబ్రాహిం అబౌద్ నిన్న ఒక ప్రకటనచేస్తూ సూడాన్ లో కొందరు స్వార్థపరులు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర పన్నినట్లు తెలిపాడు.

మొన్న మరో ముగ్గురు ప్రముఖుల అరెస్టు కూడా జరిగింది.

ఫరకాబారాజ్ నిర్మాణం

భారత జలవిద్యుచ్ఛక్తిశాఖల కార్యదర్శి అంచనా

కలకత్తా, జులై 12

పశ్చిమ బెంగాల్‌లో గంగానదిపై నిర్మించే భారతదేశానికి చెందిన ఫరకాబారాజ్ అనుకొన్న ప్రకారం 1967 నాటికిపూర్తికాగలదనిభారతప్రభుత్వ జల విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖల సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఫర్మ్‌జీ యిక్కడ మొన్న వెల్లడించారు.

శ్రీ ఫర్మ్‌జీ నాయకత్వాన 6 గురు సభ్యులు గల పరిశీలకబృందముభారత దేశ సరిహద్దులలో ప్రవహించే తూర్పు పాకిస్తాన్‌కు చెందిన నదులను పరిశీలించుటకై యిక్కడకు వచ్చి తమ పనిని పూర్తిచేసుకొని కలకత్తాకు తిరిగివెళ్ళే సమయంలో యీ బృంద నాయకుడు శ్రీ ఫర్మ్‌జీ, భారత ప్రభుత్వం ఫరకాబారాజ్ నిర్మాణం విషయంలో తీసుకొన్న నిర్ణయం వుద్దేశ్యములో లేదని వెనుకటి నిర్ణయం ప్రకారమే దీని నిర్మాణపుకార్యక్రమంనిర్వహించబడుచున్నదని విలేఖరులకు తెలియచేశారు.

గుంతీ నదీ ప్రవాహాన్ని క్రమబద్ధం చేసే విషయంలో ఉభయ దేశాలకు చెందిన ప్రభుత్వాలు సంయుక్తముగా కృషి చేయవలసి వున్నదని ఆయనవిలేఖరులకు వివరిస్తూ యీసందర్భములో పాక్ ప్రభుత్వం యేదైనాక్షేపభాన్ని రూపొందించటమనేది జరిగితే దానిని భారత ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. ఈ పరిశీలకబృందం చేసిన పర్యటనలో పాక్ ప్రభుత్వానికి చెందిన బృందము కూడ పాల్గొన్నది. పాక్ బృంద సభ్యులు, గంగానది ప్రవాహపు దిగువ భాగంలో నాలుగున్నర మైళ్ళ దూరంలో పాకిస్తాన్ ప్రభుత్వం మరో బారాజ్‌ను నిర్మించ సంకల్పించిందని దానివల్ల ఫరీద్‌పూర్, బారిసాల్ జిల్లాలకు నీటివనరులు కల్పించడానికి వీలు ఏర్పడుతుందని విలేఖరులకు చెప్పారు. ఈ పథకం అమలుజరిగితే 6 లక్షలఎకరాల భూమి సాగులోకి రాగలదని వారుపేర్కొన్నారు.

ఇండియాలో గొట్టాల ఫ్యాక్టరీ

బిటన్ సహాయం

న్యూఢిల్లీ, జులై 12

కమానీ ట్యూబ్స్ సంస్థ బొంబాయిలో నెలకొల్పనున్న గొట్టాల కర్మాగారానికి పౌ 1,75,000 అప్పుగా కామన్వెల్తు డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ ఇస్తుంది. యార్క్‌షైర్‌లోని ఇంపీరియల్ మెటల్స్ లిమిటెడ్ సహకారంతో యీ కర్మాగారమును నెలకొల్పుతారు. అవసరమయ్యే యంత్రాలను యునైటెడ్ కింగ్డంను నుంచి సప్లయిచేస్తారు. ప్రారంభంలో కర్మాగారం నిర్వహణలో ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ నిపుణులు సహాయపడతారు.

మోతీలాల్ నెహ్రూ జాతీయ ఐక్యతాసంఘ సమావేశం

హైద్రాబాద్, జులై 12

మోతీలాల్ నెహ్రూ జాతీయ ఐక్యతా సంఘ సమావేశం నిన్న సచివాలయ భవనాలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఉస్మానియావిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎస్. రెడ్డి రాష్ట్ర విద్యాశాఖాధికారి డా. ఎన్. రాంలాల్, అక్బర్ అలీఖాన్ ఎం. పి. సంఘ కార్యదర్శి, రాజాపన్నాలాల్ పిట్టీ హాజరైనారు. సంఘంలోమిగతా సభ్యులు ముకరంజా రాకుమారుడు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ బి. కె. నెహ్రూ ఊరిలో లేని కారణాన సమావేశానికి హాజరు కాలేదు.

మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవాలకొరకు వసూలు చేసిన విరాళాలను జాతీయ ఐక్యతను పెంపొందించుటకై వినియోగించే అంశముపయి సమావేశంలో చర్చలు జరిగాయి

ఈ అంశంపై తగు సూచనలుచేస్తూ నివేదికను వచ్చే కమిటీ సమావేశంలో అందచేయవలసిందని యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ ఉపసంఘ సభ్యులను కోరారు.

కమిటీ వసూలుచేసిన విరాళాలను మొత్తాలను బ్యాంకులో మూడు మాసాల ఫిక్సెడ్ డిపాజిట్లుగా వుంచుటకు యీ సమావేశంలో నిర్ణయము తీసుకోబడినది.

పథకాన్ని రూపొందించిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల నుంచి విరాళాలు సేకరించుటకు సభ్యులనిశ్చయించారు.

కృశ్చేవ్ - దత్ చర్చలు

మాస్కో, జులై 12

రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్, నిన్న భారత రాయబారి సుబిమల్ దత్‌ను ఆహ్వానించి చర్చలు జరిపారు. సోవియట్ డిప్యూటి విదేశాంగమంత్రి వాసిలీ కుజనెట్సోవ్ కూడా చర్చలప్పుడు హాజరయ్యాడు.

మీరు దాగా

అలసి పోయారా?

అలసట పోగొట్టుటకు

వి నో-మా ల్

అమోఘమైన టానిక్



నూత్న ఉత్సాహానికి పుష్టికి

బెంగాల్ ఇమ్యూనిటీ

BI/VM/-29

Telegram: 'Tutorial'. Telephone: 34936.

People's Tutorial College

Gunfoundry Road, Hyderabad.

Classes running in full swing. Join with confidence, the most reliable, renown and reputed Institution of Andhra Pradesh.

MADHYA PRADESH INTER, March 1962.
(English and Hindi Media: Arts and Commerce).

ANDHRA MATRIC, March, 1962.
(English, Telugu, Hindi and Urdu Media)

ALIGARH MATRIC April, 1962.

Postal Tution and Affiliation-a speciality.
Separate classes for girls.

Mrs. Grace George, B. Sc., B. T, Dip. Ed., M. A., [London] Director of Studies.

Ali Mohd. Alladin, M.A., [Edin] Principal.

వేలము ప్రకటన

సహకార శాఖా సేల్ ఆఫీసర్ నల్లగొండ జిల్లా (ఉత్తరము సర్కిల్) వారిచే జారీ చేయబడినది

వాది లేక డిక్రీపొందిన వారు:- ప్రాథమిక భూమి తనఖా సహకార సంఘము భువనగిరి.

ప్రతివాది లేక డిక్రీ బాకీదారు:- శ్రీ మమ్మద్ హుసేన్ తండ్రి మమ్మద్ ఇమాం సాహెబ్ నివాసము గోకారం తా॥ రామన్నపేట.

విషయము:- డిక్రీ మొత్తము రూ. 2422-69. మరియు దాని మీద అయిన వడ్డీ ఇతర ఖర్చులు వసూలు చేయుట గూర్చి.

ఇందు మూలమున సమస్త జనులకు తెలియచేయునదేమనగా పైన పేర్కొనిన డిక్రీ బాకీదారు శ్రీ మమ్మద్ హుసేన్ తండ్రి మమ్మద్ ఇమాం సాహెబ్‌కు చెందిన గోకారం గ్రామము తాలూకా రామన్నపేటలో గల భూమి సర్వేనంబర్లు, తరి 288 400 401 404 మరియు ఖుష్కి నెం. 505 బక్కరేగడి మూలమర్తతరి యర్రకుంట ఖుష్కి మొత్తం య. 10. గు. 6. దివి 24 జులై 1961 సోమవారం పగలు 2 గంటలకు గొల్లెపల్లి గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద బహిరంగముగా వేలము వేయబడును కావున ఆ రోజు వేలములో పాల్గొని యిలాంటి సదవకాశమును ఉపయోగించుకొన గలరని కోరడమైనది. పై నుదహరించిన ఆస్తులు కొనదలచిన వారు అన్ని వేళలయందు చూడవచ్చును.

వేలము షరతులు

(1) వేలములో పాటపొందిన వారు వెంటనే పాట మొత్తములో నాల్గవ వంతు డబ్బును రొక్కముగా ధరావతు చేయవలయును. చెక్కులు గాని మరి యితర విధముగా చెల్లించినయెడల అంగీకరించబడదు.

(2) మిగతా డబ్బును వేలము భాయపరచిన 30 (ముప్పది) రోజుల లోపుగా చెల్లించి రసీదు పొందవలయును. లేనియెడల మొదట చెల్లించిన నాల్గవవంతు డబ్బు వాపసు యివ్వబడదు. రెండవసారి వేయబడిన వేలములో సరియైన పాట గానియెడల, మొదట కొన్నవారే మిగతా డబ్బును, అయిన ఖర్చులను చెల్లించి ఆస్తిని పొందవలయును. రెండవసారి వేలములో పాట యెక్కువ వచ్చినయెడల, మొదటి వేలందారునకు యెక్కువ వచ్చినదానిలో యేలాంటి భాగం పొందుటకు అవకాశంలేదు.

(3) వేలములో తీసుకొన్న భూమి యెలాంటి భూమాని చిక్కులు వ ఖర్చులులేక యే తీసుకున్న వారిపేరట పట్టా మంజూరు ఈ శాఖనుండియే చేయించబడును.

(4) శ్రీయుత డిప్యూటి రిజిష్ట్రారు నల్లగొండ జిల్లా (ఉత్తరము) వారు వేలమును భాయముచేయుటకున్నూ మరియు రద్దుచేయుటకున్నూ అధికారమును కలిగియున్నారు. వేలము రద్దుచేసిన పక్షములో పాటదారు ధరావతు చేసిన నాల్గవవంతు డబ్బు వాపసు చేయబడును.

(5) శ్రీ సేల్ ఆఫీసరుగారు, వేలము తారీఖును మొట్టి కారణమును చూపక వాయిదా వేయుటకు అధికారమును కలిగియున్నారు. శ్రీ డిప్యూటి రిజిష్ట్రారువారి ఉత్తరువులకులోబడి మరి యే తారీఖునైనా వేలము పాటను నిర్ణయించుటకు అధికారమును కలిగియున్నారు.

ఇట్లు

సేల్ ఆఫీసర్,

సహకారశాఖ, నల్లగొండ జిల్లా (ఉత్తరము సర్కిల్)

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శుక్రవారం, జులై 14

416.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 కె.ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదామణి, 7-40 గాంధీ కథ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి కిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి కిలే). 1-00 స్త్రీ సంసార్ (హిందీ), 1-30 కమలాబాయి పోత్‌దార్: ఖయాల్ మధువంతీ, 1-50 తె-వా, 2-00 వాద్య సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 గాంధీ కథ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరి (మదరాస్ నుండి కిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 పైజు బాండు నాటిక రచన: టి. వెంకటాద్రి, 9-45 సుగమ్ సంగీత్, 10-00 కమలాబాయ్ పోత్‌దార్: ఖయాల్ తైతైవంతీ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వేణువు: నిలయ విద్వాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 కె. ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదామణి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 ఎస్. ఎస్. రాజు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎవలె, 9-15 లలిత్ సంగీత్: కె. మల్లికార్జున రావు, ఎమ్. ఎస్. రామారావు, ఎ. ఎమ్. రాజా, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-40 గాంధీకథ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12 10 గోటువాద్యం: నిలయ విద్వాంసుడు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 టి. ఆర్. సుబ్రహ్మణ్యం, 1-30 బృంద గానం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము 7-30 కర్ణాటక సంగీత కచేరీ, 9-00 ఆం-వా, 9-15 త్యాగరాజకృతి సమామ్నాయం: నేదునూరి కృష్ణమూర్తి, 9.30 నాటిక, 9-45 టి.ఆర్. సుబ్రహ్మణ్యం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

భారతీయ చలన చిత్రాలను గురించి శ్రీ లూథర్ ప్రసంగం

హైదరాబాద్, జులై 12

అమెరికన్ అధ్యాపకుల సమావేశములో రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖాధికారి శ్రీ నరేంద్ర లూథర్ నేటి భారతదేశ చలన చిత్రములను గురించి ప్రసంగించారు. ఈ సమావేశాన్ని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన భారతీయ నాగరికతకు సంబంధించిన ఇన్‌స్టిట్యూట్ యేర్పాటు చేసింది.

శ్రీ లూథర్ చేసిన ప్రసంగములో నేటి భారతీయ చలన చిత్రములలో అంతర్భూతములై వున్న అంశాలను పేర్కొంటూ భారతీయ సంస్కృతిని ప్రతిబింబింప చేయు దృశ్యాలు ముఖ్యముగా ముద్దులు లేకుండా చిత్రాలలో నాయకీనాయకులు నటించటము అనాదిగా జరుగుతున్నదన్నారు.

ఇటీవల కొద్ది చిత్రాలు సంఘ సేవ దృష్టితో రూపొందించబడ్డాయని అవి నేషనల్ అవార్డులుకూడ పొందటం జరిగిందని ఆయన వివరించారు.

మద్యనిషేధం చట్టం వర్తింపు విధానం

నిర్వచించాలని తీర్మానము

హైదరాబాద్, జులై 12

మద్యనిషేధచట్టము అమలు పరచుటలో అవలంబిస్తున్న విధానాన్ని నిర్వచించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ప్రదేశ్ మద్యనిషేధోద్యమ సంఘ కార్యవర్గం సర్వోదయ మండలి సంయుక్తముగా ఒక తీర్మానంచేశాయి.

ప్రదేశ్ మద్యనిషేధోద్యమ సంఘ కార్యవర్గసభ్యులు, సర్వోదయ మండలి సభ్యులు ఈనెల 9 న జరిపిన సంయుక్త సమావేశానికి శ్రీ సాధు సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశములో తెలంగాణా ప్రాంతమందు మద్యనిషేధ చట్టం అమలుపరచ వలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి చేసినవిజ్ఞప్తులకు తగిన ఫలితాలు కనపడటము లేదన్న అభిప్రాయం వ్యక్తంచేయబడినది. ఈచట్టం అమలుజరిపేవిషయంలో వెంటనే చర్య తీసుకోవాలని సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. వచ్చేఅక్టోబర్ 2 వ తేదీ (గాంధిజీ 92 వ జయంతి) నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భములో చర్య తీసుకొనని పక్షములో మద్యనిషేధచట్టము అమలునుగురించి అవసరమయిన కృషి చేయుటకు ఈ క్రిందివారితోకూడిన ఒకసంఘం సమావేశంలో నియమించబడింది. శ్రీయుతులు ప్రభాకర్ జీ, సాధుసుబ్రహ్మణ్యం, ఉమ్మెత్తల కేశవరావు దీనిలోసభ్యులు.

కృష్ణాబ్యారేజి క్రింది బంజర్లు

చేనేతవారికి మంజూరు చేయాలని విజ్ఞప్తి

చీరాల, జులై 12

చీరాల పరిసర ప్రాంతములలో వున్న అనాక్రమిత బంజర్లను నిరుపేద చేనేత ప్రజలకు పంచి యివ్వాలని ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య ఒక విజ్ఞప్తి చేస్తున్నారు:

"చీరాల ఫిర్కాలో యీపూరి పాలెంనుండి పందిళ్ళపల్లివరకు వేల కొలది చేనేత పారిశ్రామికులు చిరకాలమునుండి నివసిస్తూ వున్నారు.

చేనేత పారిశ్రామికులకు వుపవృత్తిగా వుండుటచే నిరుపేద చేనేత కుటుంబాలకు బంజరు భూములు మంజూరు చేయవలసినదని ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు చిరకాలమునుండి విజ్ఞప్తి చేస్తూవుంది

రొంపేరు భూములపై చిరకాలము నుండి ఆశపెట్టుకొని చూస్తూ వున్న చేనేత ప్రజానీకానికి చాలా అన్యాయము జరిగినది. తమ ప్రక్కన వున్న రొంపేరు భూములు చేనేత ప్రజలకు దక్కకుండా ఎచ్చటెచ్చట నుండో వచ్చిన వారికి దక్కినవి.

ఇప్పటికైనను ప్రభుత్వమువారు చీరాల పరిసరప్రాంతములలో కృష్ణాబ్యారేజి క్రింద వున్న బంజరు భూములను ప్రతినిరుపేద చేనేత కుటుంబమునకు 2 1/2 ఎకరముల చొప్పున మంజూరు చేయుటకు రెవెన్యూ అధికారులకు ఆర్డర్లు యివ్వవలసినదిగా శ్రీ కోటయ్య విజ్ఞప్తి చేయుచున్నారు."

కామన్వెల్తులో మెజార్టి నిర్ణయానుసరణ

అవసరమని మలయా ప్రధాని వివరణ

కౌలాలంపూర్, జులై 12

మలయా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ మెజార్టి నిర్ణయాన్ని శిరసావహించే సిద్ధాంతాన్ని ఆమోదించాల్సిందిగా కామన్వెల్తు సభ్యులను కోరారు. లేకపోతే యిప్పటికే గట్టిదనం లేని కామన్వెల్తు చివరకు నవ్వులపాలవుతుందని ఆయన హెచ్చరించారు.

గతరాత్రి రోటరీక్లబ్ డిన్నర్‌లో మాట్లాడుతూ మలయా ప్రధాని ఏ సమస్య పైగాని తగు నిర్ణయము తీసుకోలేనిస్థితియే యీనాడు కామన్వెల్తులోని ప్రధాని లోపమన్నారు.

మెజార్టి నిర్ణయము ప్రకారము సమస్యను తేల్చివేసే పద్ధతిని పెట్టుకోకపోతే కామన్వెల్తునుండి ఒకొక్క దేశమే వైదొలగ వచ్చునని ఆయన అన్నారు.

కేరళ వరదబాధితులనిధి

విరాళాలు యివ్వవలసిందని డా॥ రమేశ్ గాంధి విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 12

కేరళలో వచ్చిన నదీ వరదల వల్ల బాధలకు గురి అయిన వారికి సగరుమందులు వస్తువులు దుస్తుల రూపంలో సహాయం చేయుటకు వీలుగా ఉదారంగా విరాళాలు యివ్వవలసిందని మందుల ఉత్పత్తిదార్లకు, ఔషధాల వ్యాపారులకు, వివిధ తరగతులకు చెందిన వాణిజ్య ప్రముఖులకు, దాతలకు ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర మందుల దుకాణదార్ల సంఘ అధ్యక్షులు డా॥ రమేశ్ గాంధి ఒక ప్రకటన చేశారు. ఈ విరాళములు రెడ్డి హాస్టల్ నిధిలోని తన చిరునామాకు పంపవచ్చునని ఆయన దానిలో పేర్కొన్నారు.

నగర వార్తలు

శ్రీ చైతన్య గౌడీయ మఠ్ త్రిదండిస్వామి శ్రీమత్ భక్తిదైత మహాదేవ్ గోస్వామి మహారాజ్ పర్యవేక్షణలో పత్తర్‌గట్టిలోని ఉర్దూమహాల్లాలో శ్రీ చైతన్య గౌడీయ మఠ్ ఆధ్వర్యాన శ్రీ రథయాత్ర అధివాస్ ఉత్సవం యీనెల 18 వ తేదీ సాయంత్రం 7 గంటలకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భములో జరిగే బహిరంగ సభలో ఆంధ్ర అకౌంటెంట్ జనరల్ శ్రీ ఆర్ ఎన్. చటర్జీ తదితర ప్రముఖులు ప్రేమ, ధర్మము అనే అంశములపై ప్రసంగిస్తారు. ఈ ఉపన్యాసాలతో పాటు శ్రీ హరి నామ సంకీర్తనము కూడ యేర్పాటు చేయబడినది.

"మనోరమ"కు బదులు "డీలక్స్‌కోచ్"

నగరం చూడవచ్చే యాత్రికుల సౌకర్యార్థం సమాచార పౌరసంబంధాలశాఖనడుపుతున్న "మనోరమ"ను ఎయిర్ - కండిషన్డు చేయడంతో సహా పునరుద్ధరించడానికి వర్క్‌షాపుకు పంపబడింది. దీనికి బదులుగా జులై 11 నుండి ఒక 15 రోజులకొరకు డీలక్స్ బస్ ప్రవేశపెట్టబడినది.

దయానగర్‌లో ప్రార్థన సమావేశము

రెడ్‌హిల్స్ ప్రాంతానికి చెందిన దయానగర్‌లో యీనెల 9 న గాంధీ స్మారక నిధి సంస్థ ఆధ్వర్యాన జరిగిన ప్రార్థన సమావేశానికి శ్రీ బి. రాజయ్య అధ్యక్షత వహించారు.

సమావేశంలో తత్వప్రచారక్ శ్రీ విశ్వనాథం యీ సంస్థ నిర్వహించే నిర్మాణ కార్యక్రమాల లక్ష్యాలను గురించి, బాపూజీ జీవితానికి సంబంధించిన కొన్ని ఘట్టాలను వివరిస్తూఉపన్యసించారు. ఆయన యింకా గాంధీజీ ఆశయాలను, సిద్ధాంతాలను సభికులకు చెప్పారు. శ్రీయుతులు ఎస్. నారాయణస్వామి, హెచ్. మల్లయ్యసభలో ప్రసంగించారు. జనగణమనగీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

ఐక్యరాజ్యసమితికి ముగ్గురు కార్యదర్శులు

రష్యా ప్రధాని పునరభ్యర్థన

మాస్కో, జులై 12

ఐక్యరాజ్యసమితి వ్యవస్థ వివిధ రాజ్యాలను సమైక్యపరచేదిగా ఉండాలిగాని వివిధరాజ్యాల మధ్య భేదాలను సృష్టించగలిగేదిగా ఉండరాదని గతరాత్రి రష్యా ప్రధాని కృశ్చేవ్ అన్నాడు.

ఘనా అధ్యక్షుడు క్వమేన్ క్రుమా గౌరవార్థము జరిగిన విందు సమావేశములో ప్రసంగిస్తూ కృశ్చేవ్ ఐక్యరాజ్య సమితిలోని రాజ్యాలందుగల మూడు ప్రధాన వర్గాలకు చెందిన ముగ్గురు ప్రతినిధుల ఆధిపత్యాన సమితి నడవాలని పునః సూచించాడు.

సమితి ఉన్నత కార్యదర్శి పదవికి కమ్యూనిస్టు నెవరినీ రానిచ్చే అభిప్రాయము పాశ్చాత్య వర్గాలకు లేదు అందువల్ల ఎప్పుడూకూడా బహుళ ప్రాతినిధ్యం కలిగి ఉండి కూడా పాశ్చాత్య రాజ్యాల అభ్యర్థులకే ఓటు చేస్తూ సోషలిస్టు రాజ్యాలు తల ఒగ్గి ఉండవలసినదేనా అని కృశ్చేవ్ ప్రశ్నించాడు.

ఐక్యరాజ్యసమితిలో సామ్రాజ్యవాద శక్తులు పీఠం వేసుకు కూర్చున్నాయనీ సమితి తన ధర్మాన్ని సరిగా నిర్వర్తించేందుకు యీ శక్తులు అడ్డుతగులుతుంటాయనీ కృశ్చేవ్ అన్నాడు.

నవంబరులో అడినోవర్ ఇండియారాక

న్యూఢిల్లీ, జులై 12

నవంబరు మధ్య ప్రాంతంలో పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు అడినోవర్ భారతదేశానికి రానున్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ చాలా దినాల క్రితమే ఆయనను ఆహ్వానించి ఉన్నారు. వచ్చే వారం పశ్చిమ జర్మనీ నూతన రాయబారి తన పత్రాలను రాష్ట్రపతికి సమర్పించిన తదుపరి అడినోవర్ రాక వివరాలు తయారు చేయబడుతాయి.

ఇండో-జర్మన్ సంస్థ రూర్కెలా ఉక్కు కర్మాగారాన్ని కూడా అడినోవర్ సందర్శించవచ్చు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి కొంకణ నిధికి భూరివిరాళం

బొంబాయి, జులై 12

ఇండియన్ మర్చెంట్స్ ఛేంబర్ అధ్యక్షుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి కొంకణ సహాయ నిధికి రు. 11001 లు చెక్కు పంపారు.

ఒరిస్సాలో వరదల ఉధృతం తగ్గుదల

కటక్, జులై 12

ప్రస్తుత వర్షాకాలములో అత్యధిక మట్టమువరకు పెరిగిన మహానది వరద నీరు యీ ఉదయమునుండి క్రమంగా తగ్గుతున్నదనీ అయినప్పటికీ ప్రస్తుత మట్టము ప్రమాద స్థాయికన్న ఒక అడుగు ఎక్కువగానే ఉందనీ తెలుపబడింది.

మహానదికి ఉపనది అయిన కథజురిలో వరదలుకూడా క్రమంగా తగ్గుతున్నాయి. ఈ ఉపనది ఇంతవరకెన్నడూ ఇంతమట్టానికి ఎక్కలేదట.

హీరాకుడ్ జలాశయములో నీటి మట్టం యథారీతిగానే ఉంది. అంటే యిప్పటి మట్టం ప్రమాద స్థాయినుండి 4 న్నర అడుగులు ఎక్కువగానే ఉంది.

ఒరిస్సాలోని వరద పీడిత ప్రాంతాలకు ఇండియన్ ఏర్‌ఫోర్స్ డకోటాల ద్వారా ఆహార పదార్థాలు క్రిందకు వదల బడుతున్నాయి. మహానది వరద నీటమునిగిన సంబల్పూర్ పల్లపు ప్రాంతాల్లోని నీరుకూడా నేడు తగ్గిపోయింది కటక్‌లోకూడా పల్లపు ప్రాంతాలనుండి సురక్షిత ప్రాంతాలకు పోయినవారు నేడు తిరిగి తమ గృహాలను చేరుకుంటున్నారు.



మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై 11
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు		
పాలకుర్తి బియ్యం	57-00	61-00
గుజ్జులు ,,	62-00	68-00
నెం 19 నెంబర్లు	58-00	62-00
దొడ్డు బియ్యం	55-00	56-50
గర్కలు	54-00	55-00
నానకరాంలు	61-00	68-00
బంగారుతీగెలు	64 50	66.50
గొట్టెబియ్యం	51-00	53 00
24 నెంబర్లు	64-50	66.50
ఎస్. కె. కె. బియ్యం	64-00	66-00
కొత్తసాంబర్లు	66-00	74-50
పాతసాంబర్లు	68-00	76-00
కుసుమబియ్యం	60-00	61-50
పచ్చజొన్నలు	82-00	88-50
పచజొన్నలు	86-00	87-50
తెల్లజొన్నలు	88-00	41-00
పసుపు	121-00	128-00
కందులు పెద్దవి	40-00	42-00
కందులు చిన్నవి	86-00	87-00
మినుములు	54-00	57-00
సెనగలు	44 00	46.50
పెసలు	57-00	61-00
పులవలు	86-00	87-00
తెల్లం	28-00	42-00
మిరపకాయలు	80-00	180-00
చింతపండు	60-00	95-00
పుల్లిగడ్డ	18 00	21-80
యెల్లిగడ్డ	45-00	70-00
తెల్ల నువ్వులు	125-00	145-00
అముదాలు	70-00	72-00
ధనియాలు	84-00	90-00
కుసుమలు	52-00	55-00
యిలాతిపల్కు పెద్దది	118-00	128-00
యిలాతికాయ సం॥15	81-00	90-00
బన్సి గోధుమలు	56 00	61-00
శర్బతి గోధుమలు	47-00	55-00
పత్తిగింజలు	81-00	87-00
కందిపప్పు	57-00	59-00
కందిపప్పు చిన్నది	52-00	54-00
సెనగపప్పు	48-00	55-00
మినుపపప్పు	70-00	73.50
పెసరపప్పు	72-00	77-00
పల్కునూనె 10 కిలో	22-62	22-68
కల్నిపిండి	23-00	23-25
అనుములు	26-00	42-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పవచును తెప్పించుకోవచ్చును

కావేరినీటిమట్టం తగ్గుదల

కోయంబత్తూరు, జులై 12

కావేరి నదిలో నీటిమట్టం యీఉదయం భవానీ, ఈరోడ్ పట్నాలవద్ద 4 న్నర అడుగులవరకూ తగ్గింది.

తప్పక దర్శించండి:

ఆబిడ్స్‌రోడ్‌లోని మూసా బిల్డింగ్స్‌లో 16-7-1961 ఆదివారం

గొప్ప వేలం

హైదరాబాద్ ప్రముఖుల భవనములనుండి సేకరించబడిన వస్తువులు మరియు కుమారి హిల్దా మండ్‌గిల్ సన్ ఎస్టేట్ యొక్క చరాస్తులును ఆంధ్రప్రదేశ్ ఆఫీషియల్ ట్రస్టీ సూచనల ప్రకారం వేలం వేయబడును.

క్యూరియాలు, పూర్వపు చైనా విగ్రహములు, ఇంగ్లీష్ క్రాకరీ, కట్లరీ, గ్లాస్‌వేర్, ఇ. పి. వేర్. చాందిలరీలు, బ్యాన్కెట్లు, తివాచీలు, డ్యూరీలు, ఫ్రెంచి మ్యూజికల్ బెడ్, జర్మన్ పియానో, రిఫ్రిజిరేటర్, విద్యుత్ పంకాలు, ఇనప్పెట్టెలు, అలంకరణ వస్తువులు, ఫర్నీచర్.

జూలై 14, 15 తేదీలు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్,

ప్రఖ్యాత, ప్రభుత్వ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్.
బ్రాంచి: మూసా బిల్డింగ్, ఆబిడ్ రోడ్.
ఫోన్: 4849.

కావలెను

చక్కగా తెలుగు కంపోజు చేయగల కంపాజిటర్లు కావలయును. వారియొక్క యోగ్యతలను బట్టి వేతనము లివ్వబడును.

వివరములకు:

మేనేజరు
గోలకొండ పత్రిక,
హైదర్‌గూడా రోడ్, హైద్రాబాద్.

ఉషా

అమ్మకపుదుకాణము

చిక్కడపల్లిలో త్వరలో ప్రారంభం

నథూలాల్ జీ

చేనిర్వహించబడును.

ఉపామిషనులు మరియు పంకాలకు
హైద్రాబాద్ మరియు సికింద్రాబాద్ డిస్ట్రిబ్యూటర్లు.

(A. A.)

నేడు

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీ

సదారమ

జానకి, రాజ్‌కుమార్, రేలంగి.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

ప్రేక్షకులకోరికపై

రేపటి నుండి

ప్రకాష్-మంగల్‌హాట్

చిత్రా-సికింద్రాబాద్‌లో

ప్రారంభం

ఫిల్మ్‌యిస్:

ఆస్కా పంచి

నేడు ఆఖరిరోజు:

అశోక్-హైద్రాబాద్.

మనోహర్-సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-15, 9-30.

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

9 వ సంయుక్త వారం!

రేపటి నుండి

రీగల్- బైరతాబాద్.

పిందూర్ ఫిల్మ్స్ సమర్పించు

ఎవరు దొంగ?

తా: వి. సరోజాదేవి.
ఉదయకుమార్, వీరప్ప.

జగత్ రామేశ్వర్

హైదరాబాద్ మిర్జాలగూడ

జైహింద్ సూర్యాపేట్

ఆటలు: 6-0, 9-30.

—ఉదయశ్రీ విడుదల.

6 వ సంయుక్త వారం!

సంగీత, నృత్యములతో నిండిన అనుమానాస్పద కథా వస్తువు.

పతంజలి వారి:

వారంట్

(వయోజనులకు మాత్రమే)

సంగీతం: రోషన్.

తా: అశోక్‌కుమార్, షకీల పతంజలి, రాజ్ మెహర.

ఆఖరి రోజు.

లిబర్టీ బషీర్‌బాగ్. ప్రకాష్ మంగల్‌హాట్.

నేడు 2 ఆటలు: 6-15, 9-30.

మరియు

గుల్జార్ - ఔరంగాబాద్

—అన్నపూర్ణ విడుదల.

(Nima)

నేటి రాత్రి నేటి రాత్రి

సదాశివ బ్రహ్మం కథావస్తువు ప్రేక్షకుల తన్మయుల జేయుచున్నది.

కె. పి. ఆర్. ప్రొడక్షన్స్ వారి

కన్న కొడుకు

(తెలుగు)

తా॥ జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ, వేకేటి.

దీపక్ హైద్రాబాద్ — ఆటలు: 2-45, 6-15, 9-30.

మినర్వా సికింద్రాబాద్ — ఆటలు: 6-15, 9-30.

లక్ష్మి వరంగల్

దీపక్‌లో ప్రతిరోజు సా॥ 2-45 లకు మ్యాటినీ.

(Nima) —పూర్ణ విడుదల.

PHILIPS
TRANSISTOR MINOR

B4CAO7T
BASIC PRICE: RS. 440/- NET
plus Excise Duty Rs. 70/-
(exclusive of other taxes)
★ 7 Transistors and two diodes ★ 4 wave bands ★ Five push buttons ★ High efficiency oval loudspeaker ★ Built-in aerials ★ Fully tropic proof
PHILIPS novofonic RADIO
A NEW WORLD IN SOUND
Authorised Philips Radio Dealer
యూనివర్సల్ ట్రేడింగ్ & రేడియో హౌస్
1240, అబిడ్‌రోడ్, హైదరాబాద్.
(Excelent) PSPD 56

సెంట్రల్ రైల్వే
నోటీసు
బొంబాయి వి. టి. మరియు కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ మధ్య నడచు ప్రత్యేక రైళ్ళు బొంబాయి నుండి జులై 17 & 24 తేదీలు ఉ॥ 10-05 గంటలకు మరియు తిరుగు ప్రయాణమున కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ నుండి జులై 19 & 26 తేదీలలో 19-05 గం॥ బయలుదేరి నడచునట్టివి యిప్పుడు నడువవు.

టైలర్లు కావలెను
ఫుల్ ప్యాంట్లు, హాఫ్ ప్యాంట్లు కుట్టుటయందు మంచి అనుభవముగల టైలర్లు కావలయును.
శరద్
డ్రెస్ ఎంపోరియం,
336, బషీర్‌బాగ్ హైరాస్తా,
హైదరాబాద్ (ఆం. ప్ర)

4 వ సంయుక్త వారం!
భరణీవారి:
బాటసారి
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥
శ్రీనివాస్ - వరంగల్.
—నవయుగ.

రేపు సాయంత్రం 3-30 నుండి విడుదల
బౌద్ధ మతములో భక్తి విశ్వాసములు గలిగిన సన్యాసి, హంతకుడుగా మారిన వింత గాథ.
పి. ఎ. ఫిలిమ్సు:
అంగుళీమాల
(టెక్నికలర్)



తా: భారత్‌భూషణ్, నిమ్మి, అనితగుహ, అచలసహదేవ్, ఉల్లాస్, మన్‌మోహన్‌కృష్ణ, హెలెన్.
దర్శకత్వం: విజై భట్. సంగీతం: అనిల్ బిశ్వాస్.
ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.
—జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

రేపు సాయంత్రం 2-30 నుండి విడుదల
హృదయముల కరిగించే ఉత్తమ కుటుంబ కథావస్తువు
మేటి నటవర్గముతో ఇంపైన పాటలు గలిగినట్టి వినోద చిత్రము.



తా: ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కృష్ణకుమారి, చలం, రేలంగి, సూర్యకాంతం, గిరిజ.
తదుపరి మార్పు:
సాగర్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
ఆటలు:- 2-30, 6-00, 9-30.
రాజరాజేశ్వరి- వరంగల్. అశోక్ - నిజామాబాద్.
—ఈస్టు ఇండియా విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. at the Golkonda Printing Press, Hyderabad A. P

ఇండియాకు లభిస్తున్న సహాయానికి పాక్ అధ్యక్షుడు అయూబ్ గంగవెర్రులు

-ప్రధాని నెహ్రూ నిరసన

జబల్పూరు, జులై 12

విదేశాల నుండి- అమెరికా నుండి ముఖ్యంగా ఆర్థిక సహాయాన్ని పొందాలన్న ఉద్దేశముతో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భారతదేశంపై దూషణ ప్రచారం కావిస్తున్నందుకు ప్రధాని శ్రీ నెహ్రూ ఆశ్చర్యం ప్రకటించారు.

గత రాత్రి ప్రధాని నెహ్రూ 2 లక్షల మంది హాజరైన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అమెరికా వంటి దేశాలు ఇండియాకు ఆర్థిక సహాయం చేస్తున్నాయని పాక్ అధ్యక్షుడు సభల్లోను, రేడియో ప్రసంగాల్లోను ఫిర్యాదులాగా పేర్కొనడం పొరబాటు చర్య అన్నారు. భారత దేశ పంచవర్ష ప్రణాళికలకు అమెరికా సహాయపడుతున్నదని పాక్ అధ్యక్షుడు కోపగించడం తనకాశ్చర్యంగా ఉందన్నారు.

భారతదేశం సైనిక సహాయాన్ని ఎవ్వరి నుండి కోరలేదు, ఎవ్వరూ ఇవ్వనూలేదు. దేశార్థికాభ్యుదయం నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరాము. అదైనా ఋణాల రూపంలోనే. అమెరికా మున్నగు దేశాలు ఇండియాకు సహాయపడుతున్నందుకు పాక్ అధ్యక్షుడు కన్నెర్ర ప్రకటిస్తున్నాడు. ఈ పద్ధతి మంచిదికాదని నాకు విచారముగా ఉంది అని శ్రీ నెహ్రూ వివరించారు.

మునుపు కాశ్మీర్ సమస్య తీసుకొని పాకిస్తాన్ నాయకులు దుమ్మెత్తి పోసేవారు. దీనికి ఇప్పుడు ఆర్థిక సహాయం లభిస్తున్నందుకు విమర్శ కూడా జోడించబడింది. పైగా ఇండియా పొరుగు దేశాలన్నింటితో పోరాడుతున్నదని కూడా అయూబ్ ఆరోపించినందుకు శ్రీ నెహ్రూ విచారం వెల్లడించారు. అయూబ్ విమర్శనను ఖండిస్తూ శ్రీ నెహ్రూ పొరుగుదేశాలైన సిలోన్, బర్మాలతో ఇండియా సంబంధాలు సజావుగానే ఉన్నాయి. పొరుగు దేశాలతో సంబంధాలను నేపాల్ చూసుకోవాలి. నేపాల్ వ్యవహారంలో ఇండియా మాతృం జోక్యం కలిగించుకోదలచలేదు అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇక చైనాతో సంబంధాల విషయం ఒక పెద్దకథ. చైనా భారత పర్వత ప్రాంతాల్ని ఆక్రమించుకున్నందువల్లనే సంబంధాలు చెడిపోయాయి అని శ్రీ నెహ్రూ వివరించారు. ఇంత మాత్రాన అయూబ్‌ఖాన్ గొంతు చించుకొని ఇండియా తన పొరుగు రాజ్యాలతో కలహాలకు దిగుతున్నదని ప్రచారం చేయడంలో అర్థం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

నిన్న ప్రధాని నెహ్రూ మధ్య ప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజల్లోని వివిధ వర్గాలమధ్య వర్గ పోరాటం ఉన్నమాట నిజమైనప్పటికీ సాధ్యమైనంత తర్వలో యీ వర్గ పోరాటాన్ని శాంతియుతంగా నిర్మూలించాలని కోరారు. దేశంలో జరుగుతున్న సంపదుత్పత్తి సక్రమంగా పంపిణీ అయ్యేట్లు చూడాలనీఎవరో కొందరే ఆ సంపద కథినాధులుగా ఉండేట్లు చూడరాదనీ దీనివల్లనే వర్గ పోరాటం సమయగలదనీ శ్రీ నెహ్రూ తెలిపారు. సమ్మె కార్మికుల తుది ఆయుధమైనప్పటికీ దేశప్రయోజనము ప్రజాప్రయోజనమూ దృష్టిలో పరిస్థితుల్లో మాత్రం సమ్మెలు కూడదని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

నిర్మాణ కార్యక్రమాలను కంట్రాక్టర్లకు ఇచ్చే పద్ధతిని నిలిపివేయాలని నిన్న ప్రధాని నెహ్రూ అన్నారు. శ్రమదానం ద్వారా ప్రజలే నిర్మాణములో పాల్గొనేట్లయితే ఎంతో ధనం మిగులగలదని ఆయన విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

...—

సిర్పూర్‌లో అఖండ ఉపవాస దీక్ష

సిర్పూర్, జులై 12

గోరక్షణకయి సిర్పూర్ - కాగజ్‌నగర్‌లో "అఖండ ఉపవాసము" ప్రారంభింపబడి నేటికి 29రోజులైంది. ఉపవాసదీక్షలో పాల్గొన్న వారిలో 11 గురు స్త్రీలుకూడ యున్నారు. ఈ ఉపవాస కార్యక్రమ సందర్భమున సామూహిక ప్రార్థనలు, హవనము, గీతా, రామాయణ పఠనము కూడ జరుపబడుచున్నవి.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, జూలై 12	
ప్రారంభం	34-29
ముగింపు	34-25

తెలంగాణా ప్రాంతీయ సంఘ సమావేశం

హైద్రాబాదు, జులై 12

ఈనెల 9న అసెంబ్లీ భవనాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘ సమావేశానికి సంఘ అధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డిస్థానే శ్రీ పి నరసింగరావు (సంఘ సభ్యుడు) అధ్యక్షత వహించారు. సమావేశంలో స్థానిక సంస్థల అధీనములోని పౌర ఆరోగ్యానికి సంబంధించిన మురికిగూడెముల అభివృద్ధికి చెందిన (భూమిస్వాధీనము) రాష్ట్రానికి విస్తరింపచేసే 1961 సంవత్సరపు సవరణబిల్లును గురించి ఉపసంఘం అందచేసిన నివేదికను సభ్యులు ఆమోదించారు.

అమీర్‌పేటలోని ప్రకృతి చికిత్సాలయంలోని పడకలను పెంచాలని ఉపసంఘం చేసిన సిఫార్సులకు సమావేశంలో సభ్యుల ఆమోదం లభించింది.

ప్రభుత్వ శ్వేతపత్రంలో తెలంగాణ ప్రాంతమునకు సంబంధించినఅభివృద్ధిని గురించి పేర్కొన్న అంశాలపై ఉపసంఘం ఒక నివేదికను అందచేసింది. నివేదికలో పేర్కొన్న అంశాలను వచ్చే సమావేశంలో పరిశీలించుటకు సభ్యులునిశ్చయించారు.

మరికొన్ని పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, జులై 12

గత జూన్‌లో జరిగిన ఎం. డి, ఎం. ఎస్, ఎం. ఎస్సి, డి. జి. ఓ, డి. సి. హెచ్, డి. ఎఫ్. ఎం, అనెస్తీషియా డిప్లొమా, డి. ఓ. (పార్టు1) పరీక్షల ఫలితాలు ఇవి:

ఎం. డి.

ఎం. డి. (జనరల్ మెడిసిన్): ప్యాసైన వారు: 2 8 14; డిస్సెక్షన్‌లో మాత్రము నెగ్గినవారు: 1 4 5 6 7 8 9. ఎం. డి. (ఫార్మశాలజీ): ప్యాసైనవారు: 16 18; 15 17 నంబర్లవారు డిస్సెక్షన్‌లో మాత్రము నెగ్గారు.

ఎం.డి. (అబ్‌స్ట్రిటిక్స్-జినకాలజీ): 27 31 ప్యాసయ్యారు; 19 20 21 22 23 24 డిస్సెక్షన్‌లో మాత్రము నెగ్గారు.

ఎం. ఎస్.

ఎం. ఎస్. (జనరల్ సర్జరీ): నెగ్గినవారు: 10 11 13; డిస్సెక్షన్‌లో మాత్రము ప్యాసైనవారు: 1 2 3 4 5 6 7 8; ఎం.ఎస్. (ఆఫ్‌తల్ మాలజీ) ప్యాసైనవారు: 18 19; డిస్సెక్షనులో నెగ్గినవారు: 16 17.

ఎం. ఎస్సి.

ఎం.ఎస్సి. (ఫిజియాలజీ) డిస్సెక్షనులో 2 నంబరు విద్యార్థి ప్యాసైనారు. ఎం.ఎస్సి. (బయోకెమిస్ట్రీ)లో 8 నంబరు విద్యార్థికూడా డిస్సెక్షనులో నెగ్గారు.

డి. జి. ఓ. పరీక్షలో 5విద్యార్థి నెగ్గారు.

డి. సి. హెచ్. లో ప్యాసైనవారు 1 2.

డి. ఎఫ్. ఎం. లో 1వ నంబరు విద్యార్థి నెగ్గారు.

అనెస్తీషియా డిప్లొమాలో 1 2 నెగ్గారు.

డి. ఓ (పార్టు 1) లో 1 2 3 4 నెగ్గారు.

—

కార్మిక సంఘాల నమోదు

హైదరాబాదు, జులై 12

కార్మిక సంఘాల చట్టము క్రింద దిగువ పేర్కొన్న మూడు సంఘాలు నమోదయ్యాయి

(1). గుంటూరు పట్టణ రిక్షా డ్రైవర్ల సంఘము, కె రాఘ్ గుంటూరు పట్టణ పొగాకు వర్కర్ల సంఘము కార్యాలయం. కొత్తపేట, గుంటూరు. దీనికి అధ్యక్షుడు శ్రీ పి. మల్లికార్జునరావు, కార్యదర్శి శ్రీ ఆర్. వి. యల్. నరసింహారావు.

(2). ఆంధ్రప్రదేశ్ బ్రిటిష్ ఇండియా టుబాకో కార్పొరేషన్ కార్మిక సంఘము, బి. ఐ టి. కార్పొరేషన్ దగ్గర, మంగళగిరిరోడ్డు, గుంటూరు. 1 దీనికిఅధ్యక్షుడు శ్రీ కె. యల్. నరసింహం, కార్యదర్శి శ్రీ కె.యం. లింగం.

(3). పారికంపెనీ సిబ్బంది, కార్మిక సంఘం, కాడేపల్లి, గుంటూరు జిల్లా. దీనికి అధ్యక్షుడు శ్రీ బి. యల్. యన్. శాస్త్రి, కార్యదర్శి శ్రీ బి. హరనాథరావు.

—

బేసిక్ ఉపాధ్యాయ విద్యార్థి మృతి

ఆర్మూరు, జులై 12

ఆర్మూర్ బేసిక్ శిక్షణాలయములో ఉపాధ్యాయ విద్యార్థియగు శ్రీలక్ష్మీ నారాయణస్వామి (మునిపల్లి) జులై 10 న రాత్రి మృతి నొందెను. ఆతని ఆత్మశాంతికై ఆర్మూర్ శిక్షణాలయములో సంతాపసభ జరిగినది.

హైద్రాబాదులో ఫార్మసీకళాశాల

స్థాపించుటకు కెమిస్టు, డ్రగ్గిస్టుల సంఘ కార్య నిర్వాహకవర్గ సంకల్పం

హైదరాబాద్, జులై 12

ఆంధ్రప్రదేశ్ కెమిస్టులు మరియు డ్రగ్గిస్టుల సంఘ కార్యనిర్వాహకవర్గం ఈనెల చివరివారంలో ఇచట సమావేశమై ఔషధాలు చేయుటలో శిక్షణ గరిపేందుకు ఒక కళాశాలనుఏర్పాటు చేయువిషయాన్ని గూర్చిచర్చించగలదు

సంఘాధ్యక్షులు డా॥ రమేశ్ గంధి పై విషయాన్ని ప్రకటిస్తూ వైద్య, పరిజా రోగ్య విషయాలలో శిక్షణ యిచ్చేందుకై తృతీయ ప్రణాళికలో కేటాయించబడిన మొత్తము ద్వితీయ పరిణాళిక కేటాయింపుతో పోల్చినచో చాలా స్వల్పమని, మందులు తయారు చేయువారి కొరత యున్నందున శిక్షణకై ఒక కళాశాలను స్థాపించుట ముఖ్యావసరమై యున్నదని వెల్లడించారు.

ఇండియా ఫార్మసీ కౌన్సిల్ అంచనా ప్రకారం తృతీయ పరిణాళిక అంతంవరకు దేశావసరంకన్నా 28893 గురు మందులు తయారు చేయువారు తక్కువఉంటారు 1961లో22161మంది కొరతఉంది. కనుక మందుల తయారు చేయుటలో శిక్షణనిచ్చేందుకై అధిక శ్రద్ధ వహించాల్సి యుందని ఆయన అన్నారు.

—

ప్రజాభిప్రాయ సేకరణకు ప్రశ్నావళి

భావసమైక్యతా సాధన సంఘ సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 12

డాక్టర్ సంపూర్ణానంద్ అధ్యక్షతక్రింద ఇక్కడ సమావేశమైన భావసమైక్యతాసాధన సంఘం విద్యాబోధన ద్వారా భావసమైక్యతా సాధనకుగల అవకాశాలను గురించి ప్రజాభిప్రాయము తెలుసుకునేందుకై ఒక ప్రశ్నావళి జారీచేయడానికి నిశ్చయించుకున్నది.

ప్రాథమిక సెకండరీ విద్యా దశలలో పాఠ్యగ్రంథాలకు సంబంధించిన వివిధ సమస్యలను పరిశీలించేందుకై పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. ఇ. టి. బేరో ఢిల్లికి చెందినఆచార్య ఎమ్.ఎన్. శ్రీనివాస్, ఛాయ్‌బోధ్‌సింగ్‌లతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించాలని కూడా యీ సంఘం నిశ్చయించింది. ఈ ఉపసంఘం పాఠ్యగ్రంథాలలోని వస్తువు వాటి ఉత్పత్తికి సంబంధించిపూర్తిసమీక్ష నిర్వహిస్తుంది

ఈ సంఘం యొక్క తాత్కాలిక నివేదిక మూడు నెలలలోగా భారత ప్రభుత్వానికి అందజేయబడుతుందని ఆశిస్తున్నారు.

ఈ సంఘం యొక్క మరుసటి సమావేశంన్యూఢిల్లీలో ఆగస్టు19,20వ తేదీలలో జరుగుతుంది. .....

పారిశ్రామిక వివాదాలు

హైద్రాబాద్, జులై 12

కాడేపల్లిలోని తూర్పుకోస్తాఆహార పదార్థాల కంపెనీ యజమానులకూ, కార్మికులకూ మధ్య బోనస్ విషయములో యేర్పడిన వివాదాన్ని హైదరాబాద్ పారిశ్రామిక న్యాయస్థానం వారి తీర్పునకు పంపటం జరిగింది.

ఎ.పి.వి. 1792 వ నెంబరు బస్సు యజమానులకూ, కె. అప్పారావుఅనే ఉద్యోగికి మధ్య శ్రీ అప్పారావును పనిలోనుంచి తొలిగించిన విషయంలో ఏర్పడిన వివాదం పరిష్కారార్థమై గుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదించబడింది. ఈ వ్యవహారంలో విశాఖజిల్లా మోటారు రవాణా పనివారలసంఘం శ్రీఅప్పారావుకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

—

పంచాయతీ అధ్యక్షులతొలగింపు

హైద్రాబాదు, జులై 12

గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా గుండవల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ షేక్ బడేమీరాసాహబును 21-7-1961 నుండి ఆపదవినుండి తొలగిస్తూ స్థానిక పరిపాలనశాఖ డైరెక్టరు ఆదేశమిచ్చారు.

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకా గలయగూడెం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెన్నమనేని సత్యనారాయణను 25-7-1961 నుండి ఆపదవి నుండి తొలగిస్తూ స్థానిక పరిపాలనాశాఖ డైరెక్టరు ఉత్తర్వు జారీచేశారు.

—...

హిందీ ఆర్ట్సుకళాశాల ప్రారంభోత్సవం వాయిదా

ఉస్మానియా విశ్వవిద్యాలయంచే నియమింపబడిన పరిశీలక బృందము హిందీ మహా విద్యాలయ సమితి ప్రారంభించనున్న హిందీఆర్ట్సు కళాశాలను దర్శించింది. కాని కళాశాలను అనుబంధ కళాశాలగా గుర్తిస్తూ విశ్వవిద్యాలయం సమితికి జాబు వ్రాయలేదు. కనుక 1961 జులై 14న కేంద్రవిద్యామంత్రి డా॥ శ్రీమాలిచే జరుగవలసిన కళాశాల ప్రారంభోత్సవము విశ్వ విద్యాలయానుమతి లభించువరకు నిలిపి వేయబడిందని కళాశాల ప్రిన్సిపాల్ ఒక పత్రికాప్రకటన చేశారు.

ఫీజు హెచ్చింపు ఆందోళన విరమించండి

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు రిజిస్ట్రార్ అపీల్

హైదరాబాదు, జులై 12

ట్యూషన్ ఫీజు హెచ్చింపునకు నిరసనగా ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు నేడు గూడా సమ్మె చేశారు. హైదరాబాదు సాయంకళాశాల విద్యార్థులు నేటిరాత్రి సమావేశమై ఫీజు హెచ్చింపునకు నిరసిస్తూ ఒక తీర్మానము చేశారు.

ఈనెల 9 10 తేదీలలో ఢిల్లీలో సమావేశమైన అఖిలభారత విద్యార్థుల కన్వెన్షన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు ఫీజును హెచ్చించడాన్ని విమర్శిస్తూ ఒక తీర్మానము చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎన్. యు. ఎస్. అధ్యక్షుడు పల్వాయి గోవర్ధనరెడ్డి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

రిజిస్ట్రార్ ప్రకటన

ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ వైస్‌ఛాన్సలర్ పక్షాన ఒక ప్రకటనచేస్తూ విద్యార్థులను ఆందోళనను విరమించు కోవలసినదిగా కోరారు. ఫీజుహెచ్చింపు విశ్వవిద్యాలయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తప్పనిసరిగా చేయవలసి వచ్చినదని చేసిన హెచ్చింపుగూడా చాలా కొద్దేనని అది మిగతా విశ్వవిద్యాలయాలతో పోల్చిచూచిన తక్కువేనని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయ విద్యార్థులకు తగిన ఫ్రీషిప్‌లు, స్కాలర్ షిప్‌లు, బర్సరీలు ఇతర సౌకర్యాలు ఉన్నాయని, అవసరమైన అర్హులగు బీద విద్యార్థులకు మరింతగా సహాయపడటము జరుగగలదని తెలిపారు.

.....

పద్మశాలి భవన నిర్మాణం

విరాళాలకై విజ్ఞప్తి

హైద్రాబాదు, 12

పద్మశాలి మహాసభ సంయుక్త కార్యదర్శులు బి. రామచంద్రయ్య కటకం శ్రీ రంగం గారలు ఒక ప్రకటనలో ఇలా తెలుపుతున్నారు :—

పద్మశాలి భవన నిర్మాణపు పనులు ఆర్థిక లోపంవల్ల చాలా కాలము నుండి మందకొడిగా నడుస్తున్నవి. ఉదారులయిన వారినుండి విరాళముల ప్రోగుచేసి ఈ భవనములో కొంత భాగము పూర్తిచేయ ఉద్దేశింపబడినదికావునదాతలు తమవిరాళముల గౌలిగూడా రామమందిరం వీధిలో గల పద్మశాలి సంఘ కార్యాలయమునకు అందచేయ ప్రార్థించుచున్నాము.

—

విదేశీమారకంనిబంధనల ఉల్లంఘన నేరాలు

మే, జూన్ నెలలలో 53 కేసులలో తీర్పు

న్యూఢిల్లీ, జులై 12

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ తాలూకు అమలు శాఖ కార్యాలయం డైరెక్టరు శ్రీ ఎ.యం. ఛటర్జీ 1961 మే, జూన్ నెలలలో విదేశీమారకము క్రమబద్ధము చట్టం నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన 53 కేసులలో తీర్పుచెప్పి ఆ నేరాలకు పాల్పడిన వలువురికి మొత్తము 2,17,000 రూపాయలు పెనాల్టీ విధించారు. ఆ నేరాలు చేసిన వారిలో కంపెనీలు, సంస్థల యజమానులు, డైరెక్టర్లు, తదితరులు వున్నారు. అదిగాక 4,000 రూపాయలు డార్మిష్టు, 39 అమెరికన్ డాలర్ల చెక్కు, 200 స్విస్ ఫ్రాంకుల కరెన్సీ నోట్లు, 4115 అమెరికన్ డాలర్లు ప్రభుత్వానికి స్వాధీనము చేశారు.

—

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ఉత్పత్తి

హైద్రాబాదు, జులై 12

1961 ఏప్రిల్‌లో రాష్ట్రములో వివిధ పరిశ్రమలలో ఉత్పత్తి యీ విధముగా వున్నది. పంచదార 27028 మెట్రిక్ టన్నులు ప్రత్తి నూలు 14 90,000 కి.గ్రా. ప్రత్తి వస్త్రాలు 15,08,000 మీటర్లు జనపనార 2868 మెట్రిక్ టన్నులు; రేయాన్ నూలు 74.00 కి గ్రాములు; రేయాన్ వస్త్రాలు 456000 మీటర్లు; ఎముకల ఎరువు 318 మెట్రిక్ టన్నులు రసాయనిక ఎరువులు 1020 మె.టన్నులు; వెల్డింగ్ గాన్, ఆక్సిజన్ 80256 ఘ. మీటర్లు;అసిటలిన్ 5400 ఘ. మీటర్లు; గంజి 828 మె. టన్నులు; సిమెంటు రేకులు 3377 మె. టన్నులు; గ్లాస్ 154 మె, టన్నులు; సిమెంటు 56808 మె. టన్నులు; బొగ్గు 2,08,000 మె. టన్నులు; కాగితం 2545 మె టన్నులు; వనస్పతి 1069 మె. టన్నులు; ఉప్పు 51000 మె. టన్నులు.

(1 వ పేజి తరువాయి)

నుండి తవ్వడమే భూమిని లాగుకోవాలని ప్రధాని అన్నారు.

"దున్నేవారికే భూమియుండాలి. వ్యవసాయ పట్టభద్రులు తమభూమిని తామే దున్నుకొనుట చాలాముఖ్యం. భూమి దున్నుటవల్ల పట్లాం బురద అవుతుందని విద్యార్థులు భావించిన, వారు యెవరికీ పుపయోగపడరు. ఈ వ్యవసాయి కళాశాలలన్నీ శుష్కదండుగే, విద్యార్థులు ఫిక్‌నిక్ పుల్లా సంతోగా క వ్యవసాయదారులతో కలిసి పని చేసేందుకై గ్రామాలకు వెళ్ళాలి." అని శ్రీ నెహ్రూ చెప్పారు.

వ్యవసాయంలోకి భారీ యంత్రాలను ప్రవేశపెట్టు మనస్తత్వాన్ని ప్రధాని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా యిది మన దేశానికి తగదని, అచటచట ట్రాక్టర్ల వినియోగించవచ్చుగాని వాటితోనే వ్యవసాయం జరుగాలనే ధోరణిలో పడిపోగూడదని ఆయన కోరారు.

—

లారీ బోల్తాపడి ఒకని మృతి

అమ్రేలి, జులై 12

తాము ప్రయాణం చేస్తున్న లారీ బోల్తాపడగా ఒకరు చనిపోయారు. మరొకరు తీవ్రంగా గాయపడినారు. ఈసంఘటన అమ్రేలి అహ్మదాబాద్ రూట్‌పై రంఘోలా గ్రామంవద్ద జరిగింది.

—

కృష్ణా నది పొంగులు

సాంగ్లి, జులై 12

గడచిన మూడు రోజుల నుండి అధిక వర్షాలు కురియడంవల్ల కృష్ణా నది నీరును నింపుకొని పొంగు వారుతున్నది, సాంగ్లి పట్టణంలోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళుతున్నారు.

ఐడుతోంది.

గౌరాణి కొత్తరకం విత్తనాలు త్వరలోనే ముధోల్‌లోని మొక్కల పెంపక కేంద్రంనుంచి అందజేస్తారు.

ప్రస్తుతంవున్న పి. ఎ. 1 కు బదులుగా ఆంధ్ర- అమెరికన్, విత్తనాలు కొత్తరకంని పెంచడానికి ఇచ్చోడ అనేచోట ఒక ప్రయోగ కేంద్రం ప్రారంభించాలని సంకల్పించబడింది.

1960-61 లో పి ఎ. 1, లక్ష్మి, జి. 6 ఇంకా ఇతరరకం విత్తనాలు 5000 మణుగులదాకా పంచిపెట్టబడ్డాయి. ఈ మేలురకం విత్తనాలు 80000 ఎకరాలలో పండించడానికి సరిపోతాయి.

శుక్ర, శని, ఆదివారములలో
ఉ॥ 11-30 గంటలకు
ప్రత్యేక ఆటలు.
తక్కువ రేట్లు:
యం. జి. యం వారి
* కిస్‌మత్ *
(సినిమాస్కోప్‌లో)
తా॥ హోవార్డ్‌కీల్ - అన్‌క్లిఫ్-
బసంత్
(కాచిగూడ బస్‌స్టాప్)
హైదరాబాద్.

నేడే చూడండి! నేడే చూడండి!
బి. ఆర్. ఫిలిమ్స్ వారి:
కానూన్
BR FILMS
జమ్ అుద్ అజంతా
(పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్)
హైదరాబాద్. సికింద్రాబాద్
రెండు థియేటలో నేడు 3 ఆటలు: 3-30.
ఆటల వేళల్లో అడ్వాన్స్ బుకింగ్.
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

రేపు 3-30 నుండి
విడుదల
విజై ఫిలిమ్స్ వారి
పియా మిలన్ కీ ఆస్
దర్శకత్వం, సంగీతం:
ఎస్. ఎస్. త్రిపాఠి.
తా: అమిత, మనోజ్‌కుమార్, జీవన్, నళినీశోంకర్, సుజాత, డైసీఇరాని, సుందర్.
అశోక్ హైద్రాబాద్. & మనోహర్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
—జనతా చిత్రా విడుదల.